నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హైదరాబాద్
శనివారం | డిసెంబర్ 23, 2023 | www.navatelangana.com

కొత్త హెయిర్ ఆయిల్ 'సంపూర్ణ' విడుదల

నవతెలంగాణ-సిటీబ్యూరో

పారాచూట్ అడ్వాన్స్‌డ్ కొత్త హెయిర్ ఆయిల్ 'సంపూర్ణ'ను విడుదల చేసింది. ది పారాచూట్ అడ్వాన్స్‌డ్ పోర్ట్ ఫోలియోలోని ఈ కొత్త హెయిర్ ఆయిల్ సంపూర్ణ కొబ్బరి మంచిదనంతో పాటు 5 ప్రత్యేక మూలికలు-ఉసిరి, మందార, కలబంద, మెంతి, కరివేపాకుతో సుసంపన్నమైదిగా ఉంది. మందపాటి, పొడవాటి నల్లటి జుట్టును అందిస్తుంది. మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమశ్రీ బోస్ అవస్థి మాట్లాడుతూ 'మారికోలో, ప్రజల జీవితాల్లో నిజంగా మార్పు తెచ్చే ఉత్పత్తులను రూపొందించడంలో మేం చాలా గర్వపడుతున్నాం. పారాచూట్ అడ్వాన్స్‌డ్ సంపూర్ణ పరిచయం మా హెయిర్ కేర్ పోర్ట్ ఫోలియోలో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. నేటి వేగవంతమైన జీవనశైలిలో, జుట్టు అందంగా, ఆరోగ్యంగా ఉండటానికి 'ఎక్స్ ట్రా కేర్' అవసరం. అలాంటి 'ఎక్స్ ట్రా కేర్'ను కొబ్బరి పోషక శక్తిని ఐదు అసాధారణమైన మూలికలు-ఆమ్లా, మందార, కల బంద, మేతి, కరివేపాకు తో కలపడం ద్వారా 'పారాచూట్ అడ్వాన్స్ డ్ సంపూర్ణ' అందిస్తుందని తెలిపారు. ప్రముఖ రిటైల్ అవుట్ లెట్‌లలో అందుబాటులో ఉంది.

27న కాంగ్రెస్‌లో చేరనున్న గంధం రాజు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ కాలనీ బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంధం రాజు 27న కాంగ్రెస్‌లో చేరుతున్న సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావును మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు పొడుగు అప్పారావు, దొడ్డి రంగస్వామి, డివిజన్ మహిళ అధ్యక్షురాలు రజిత తదితరులు పాల్గొన్నారు.

దానకిశోర్ డైనమిక్, విజనరీ కలిగిన అధికారి





టీజీవో, టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘన సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీజీవో, టీఎన్జీవో ఆధ్వర్యంలో జలమండలి మాజీ ఎండీ, ప్రస్తుత పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్‌ను ఘనంగా సన్మానించారు. టీజీవో జలమండలి శాఖ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, టీఎన్జీవో శాఖ అధ్యక్షుడు మహేష్ కుమార్, ఇతర సభ్యులు ఆయనకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. దానకిశోర్ డైనమిక్, విజనరీ కలిగిన అధికారన్నారు. జలమండలి ఉద్యోగుల సంక్షేమానికి ఆయన ఎంతో పాటుపడ్డారని తెలిపారు. బోర్డులో అర్హత ఉండీ ఎంతో కాలంగా ప్రమోషన్ రాని వారికి పదోన్నతులు కల్పించి వారికి మేలు చేశారని గుర్తు చేశారు. బోర్డులో సుమారు 3 వేల మంది ఉంటే, దాదాపు 2400లకు పైగా మందికి ఆయన హయాంలో ప్రమోషన్లు లభించాయని వివరించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా పీఆర్సీ అమలు చేసేందుకు ఆయన కృషి చేశారన్నారు. ఆయన నాయకత్వంలో జలమండలి ఎన్నో ఘనతలు సాధించిందని కొనియాడారు. దేశంలోని ఇతర బోర్డులకు ఒక మంచి ఉదాహరణగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో జలమండలి శాఖ ఉపాధ్యక్షురాలు చంద్రజ్యోతి, ఈసీ మెంబర్ రమేశ్ బాబు, టీఎన్జీవో శాఖ ప్రతినిధులు బిల్కిస్ బాను, అశ్విన్, బాలసుబ్రహ్మణ్యం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సర్కిళ్లవారిగా వంద శాతం ఆస్తిపన్ను వసూలు చేయాలి

- కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సర్కిళ్లవారిగా వంద శాతం ఆస్తిపన్ను వసూలు చేయాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆస్తి పన్ను వసూళ్ల పై అడిషనల్, జోనల్, డిప్యూటీ కమిషనర్‌లు, ఏ.ఎం.సిలతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా 18.9 లక్షల ప్రాపర్టీలలో 2023 డిసెంబర్ 20 నాటికి రూ. 1208.35 కోట్ల ఆస్తి పన్ను సేకరించామని తెలిపారు. రానున్న ఎన్నికలను దష్టిలో పెట్టుకొని ఆస్తిపన్ను వసూళ్లను ఫిబ్రవరి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్కిళ్ల వారీగా ఆస్తి పన్ను బకాయిలు కట్టలేని వారి జాబితాను పరిశీలించి వసూలుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆస్తి పన్ను వసూళ్లలో ఎటువంటి కోర్టు కేసులు ఉన్నా సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్, వాణిజ్య హాస్టల్, స్టేడియంల ఆస్తి పన్ను వసూళ్లను చేపట్టాలని తెలిపారు. ఆస్తి పన్ను వసూళ్ల పై క్షేత్రస్థాయిలో జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు, ఏ.ఎం.సి లు ప్రతి రోజు రివ్యూ నిర్వహించాలని తెలిపారు. బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు ప్రతి రోజు ఉదయం విధులకు హాజరై రిపోర్ట్ చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్ జోనల్ కమిషనర్లు వెంకటేష్ దోత్రె, మమత, శ్రీనివాస్ రెడ్డి, రవికిరణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల బయోమెట్రిక్ సమయంలో మార్పులు చేయాలి

- తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం అధ్యక్షులు తిపర్తి యాదయ్య
- గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-ముషీరాబాద్

కార్మికుల బయోమెట్రిక్ మెషిన్ సమయంలో మార్పులు చేయాలని తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం అధ్యక్షులు తిపర్తి యాదయ్య అన్నారు. శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమీషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం తిపర్తి యాదయ్య మాట్లాడుతూ చలికాలంలో తీవ్రమైన చలి ఉండటం వలన పారిశుద్ధ్య కార్మికులకు చాలా ఇబ్బందులకు అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. ప్రసుతం ఉన్న సమయము 5 గంటల నుంచి 6 గంటల వరకు కావున ఈ సమయాన్ని 6గంటల నుంచి 7 గంటల వరకు బయోమెట్రిక్ మెషిన్‌లో మార్పు చేయవలసిందిగా కోరారు. ప్రతి సంవత్సరం చలి కాలంలో 6గంటల నుంచి 7 గంటల వరకు హాజరు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. కావున బయోమెట్రిక్ సమయంలో మార్పులు చేయాలని కోరారు.

లో ప్రెషర్ నీటి సమస్య పరిష్కారానికి కృషి



నవ తెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట డివిజన్ పరిధిలోని నరేంద్ర నగర్ లో గత కొంతకాలంగాలో ప్రెషర్ మంచినీటి సరఫరా సరిగ్గా లేదని స్థానిక ప్రజలు అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన కార్పొరేటర్ సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులను పిలిపించి సమస్యను వారికి వివరించి వెంటనే లో ప్రెషర్ సమస్యని పరిష్కరించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సహకారంతో నిరంతరం డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నానని, ఎక్కడ కూడా మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్ ,లైన్మెన్ సతీష్, స్థానిక బస్తీ ప్రజలు సతీష్, అంజయ్య, నరసయ్య, అనిత, చంద్రకళ , నరసింహ, పద్మ, విజయలక్ష్మి , అంజమ్మ, బాలమణి , పోచమ్మ, పద్మ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.


డీహెచ్, డీఎంఈని కలిసిన తెలంగాణ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ తరుపున నూతనంగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ బాధ్యతలు స్వీకరించిన రవీంద్ర నాయక్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా బాధ్యతలు స్వీకరించిన త్రివేణిని కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారికి యూనియన్ తరుపున లాబ్ టెక్నీషియన్ గ్రేడ్-1 ప్రమోషన్, డైటీసియన్, బయోకెమిస్ట్, లైబ్రేరియన్ పోస్టుల ప్రమోషన్ గురించి వినతిపత్రం అందజేస్తే వారు సానుకూలంగా స్పందించినట్టు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. డీహెచ్, డీఎంఈని కలిసిన వారిలో ల్యాబ్ టెక్నీషియన్ స్టేట్ ప్రెసిడెంట్ నిజముద్దీన్, స్టేట్ జనరల్ సెక్రెటరీ లాలు లాల్, ట్రెజరర్ మోహన్‌రావు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ హరి శంకర్, అక్బర్, అజర్, శ్రీకాంత్, చంద్రశేఖర్, విజయ్ భాస్కర్, తదితరులు ఉన్నారు.

సుద్దాల హనుమంతు రైతాంగ సాయుధ పోరాట కవి



నవతెలంగాణ-కల్చరల్

సుద్దాల హనుమంతు కేవలం గీత రచయిత మాత్రమే కాదని తెలంగాణ రైతాంగ ఉద్యమంలో ఆయుధం పట్టిన కవి అని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ పూర్వ చైర్మెన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ తెలిపారు. శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణ లో జరుగుతున్న దశాబ్ది పూర్వ మహనీయులు కార్యక్రమాల్లో భాగంగా సుద్దాల హనుమంతు యాదిలో పేరిట సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయాచితం శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. వీరోచిత పోరాటాల గడ్డ నల్గొండ జిల్లాలోని పల్లెలో పుట్టిన హనుమంతు చిన్న నేటినుంచే భూస్వాములకు నైజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించరన్నారు.

బండేనక బండి కట్టి గీతంతో హనుమంతు నాడు తెలంగాణ గ్రామీణ ప్రజలను చైతన్య పరిచారన్నారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై యువ కళా వాహిని సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మి నారాయణ మాట్లాడుతూ గాన సభ నిర్వహణలో వివిధ రంగ ప్రముఖులకు నివాళులుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని నేటి తరానికి గుర్తు చేయటం అభినందనీయన్నారు. గాయకుడు త్రినాధ్‌రావు, గాన సభ సభ్యుడు శంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానను సందర్శించిన కార్పొరేటర్



నవతెలంగాణ-అంబర్‌పేట

కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ శుక్రవారం మౌలానా ఆజాద్ నగర్‌లో గల బస్తీ దవాఖానాల సందర్శించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నందున అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని డాక్టర్‌లకి సూచించారు. కరోనా వ్యాప్తి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

ఇన్‌చార్జీ డీఎంఈ డాక్టర్ త్రివేణికి ఘన సన్మానం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ వైద్య, విద్య ఇన్‌చార్జీ సంచాలకులుగా నియమితులైన డాక్టర్ త్రివేణీని కలిసి పూలబొకే అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, కోశాధికారి యాదయ్య, ఉపాధ్యక్షులు శంకర్, ఎల్ రాం చందర్, కార్యదర్శి ప్రియదర్శిని, సభ్యులు రాధిక ,కళ్యాణ్ తదితరులున్నారు.

వంశీ రామరాజుకు అంతర్జాతీయ తెలుగు మహాసభలో పురస్కారం



నవతెలంగాణ-కల్చరల్

నన్నయ మహా భారత రచనకు ప్రేరకుడైన రాజ రాజ నరేంద్రుడు పట్టాభిషిక్తుడై సహ స్రాబ్ది గడిచిన సందర్భం పురస్కరించుకొని రాజమహేంద్రవరంలో జనవరి 5,6,7 తేదీలలో ఆంధ్ర సారస్వత పరిషత్ చైతన్య విద్యా సంస్థల నిర్వహణలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు జరుగనున్నాయి. ఈ మహాసభలలో వంశీ సంస్థల అధినేత వంశీ రామ రాజు తెలుగు భాష సంస్కతి సాహితీ రంగాలకు చేస్తున్న కృషికి గాను పూర్ణ కుంభ పురస్కారంకు ఎంపిక చేసినట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. జనవరి 5న రాజమహేంద్ర వరంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగే కార్యక్రమంలో అందజేస్తారు.

ఘనంగా అరోరా కాలేజీ (అటానమస్) వారి ఆలాప్ -2023



నవతెలంగాణ-ముషీరాబాద్

ఘనంగా అరోరా కాలేజ్ (అటానమస్) వారి ఆలాప్ -2023 కార్యక్రమం జరిగింది. శుక్రవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రప్రథమంగా అటానమస్ స్టేటస్ సాధించిన రామంతపూర్‌లోని అరోరా పీజీ కళాశాల యొక్క నూతన విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రాం కార్యక్రమము ఆర్టీసీ కళాభవన్‌లో ఆలాప్-2023 పేరిట ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫైనాన్స్ డైరెక్టర్ సతీష్ కుమార్ నాగమల్ల, డిస్టింగ్ విష్ట్ గెస్ట్, ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ ప్రొఫెసర్ డి శ్రీరాములు, ఎమినెంట్ గెస్ట్ ఇండియా హెడ్ డైట్ లాస్ట్ డివిజన్, డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్, డాక్టర్ బి.అరుణ్ కుమార్, స్పెషల్ గెస్ట్, డైరెక్టర్ ఫైన్ షార్ప్ గ్లోబల్ అకాడమీ, భాను ప్రకాష్ ఉమాపతి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్షణాలు కలిగి ఉండాలి, మార్కులు, గ్రేడ్లు పైననే దృష్టి పెట్టాకుండా వారి లక్ష్యంపై దృష్టి పెట్టాలి. పుస్తకాల గురించి పూర్తి వివరంగా తెలుసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఒక లక్ష్యానికి చేరుకోవాలంటే ప్రపంచంలో జరిగే అన్ని విషయాల గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ డాక్టర్ నిమ్మటూరి రమేష్ బాబు, వైస్ చైర్మెన్ అనుదీప్, డైరెక్టర్ డాక్టర్ ఎం మాధవి, డైరెక్టర్ ప్లేస్మెంట్స్ డాక్టర్ రఘునాగా ప్రభాకర్, ఎంబీఏ ఎంసీఏ విభాగాల అధిపతులు డాక్టర్ సిహెచ్ సతీష్ కుమార్, ఈ దేవేందర్ రావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కర సేవకులకు సన్మానం



నవతెలంగాణ-అంబర్‌పేట

అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన కర సేవకులను శివ క్షేత్ర పీఠాధిపతి శివ స్వామి శుక్రవారం ఘనంగా సన్మానించారు. 1990లో అయోధ్యకు వెళ్లి అరెస్టెయి 48 రోజులు జైలు జీవితం గడిపిన కరసేవకులు నాయిని బుచ్చిరెడ్డి, బొల్లంపల్లి రంజిత్ రెడ్డి, లిక్కం అనిల్ కుమార్, కొండ శివ ముదిరాజ్ లను స్వామీజీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు నాయకులు గంధమాల ఆనంద్ గౌడ్, దత్తు ముదిరాజ్, మధుసూదన్, రవికాంత్, శివకుమార్, గోవర్ధన్ రెడ్డి, లక్ష్మణ్, నర్సింగ్ రావు, కవితా రెడ్డి, దేవిక రెడ్డి, లక్ష్మీ కళ్యాణం తదితరులు పాల్గొన్నారు.

కొవిడ్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధం..

కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్






నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కొవిడ్‌ను కొత్తగా వచ్చిన కొవిడ్ జేఎన్-1ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం ఆసుపత్రిలోని ఆయన ఛాంబర్‌లో మాట్లాడుతూ .. దగ్గు, జలుబు, జ్వరం, కీళ్ల నొప్పులు ఉంటే వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. అనుమానితులకు ఆర్‌టీపీసీఆర్, కొవిడ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసుపత్రిలో ఐసోలేషన్ వార్డు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని సూచించారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రోగులను వైద్యం అందించేందుకు ఆసుపత్రిలో అన్ని ఏర్పాట్లు చేసామని తెలిపారు.

ప్రజలకు ఆయుర్వేద వైద్యం మేలు..

- చలికాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
- ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శీనివాసరావు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఆయుర్వేద వైద్యంతో ప్రజలకు మేలు జరుగుతుందని కింగ్ కోఠి ప్రభుత్వ పాలిక్లినిక్ ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కింగ్ కోఠి పాలిక్లినిక్ (ఆయుర్వేదం)లో ఆయన మాట్లాడుతూ.. చలికాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేద వైద్యంలో చికిత్సలు అందిస్తున్నామన్నారు. చలికాలంలో జీర్ణశక్తి పెరుగుతుంది కాబట్టి నెయ్యి, స్వీట్లు, మినపప్పు వంటి పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యంగా ఉండడానికి శ్రమ వ్యాయమాలు, గోరువెచ్చని నీరు తాగడం, నూలు దుస్తులు ధరించాలని సూచించారు. రోజుకు 10 నుంచి 15 గ్లాసుల వరకు మరిగించిన నీటినీ తీసుకోవాలన్నారు. చిటికెడు ఉప్పు, పసుపు పొడితో పుక్కులించాలన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు, ఆస్తమా బాధపడే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జ్వరం, జలుబు, రుమటాయిడ్, అర్థ రైటిస్, బ్రోనైకైటిస్ ఆస్తమా, ఫైల్స్, ఫిస్టులా, వెన్నునొప్పి లాంటివ్యాధులకు మందులు అందిస్తున్నామన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. రోగులకు ఉచితంగా ఆయుర్వేద మందులను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి రామదాసు, ఫార్మసిస్ట్ జే. సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కలుషిత మంచినీటి సమస్యను పరిష్కరించండి



నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి వాటర్ వర్క్స్ డీజీఎం విష్ణువర్ధన్ రెడ్డినీ కలిసి డివిజన్‌లో నెలకొన్న కలుషిత మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. డివిజన్‌లో ఉన్న సమస్యలు కలుషిత నీరు, లో ప్రెషర్, పెండింగ్‌లో ఉన్న పనుల గురించి డీసీఎంతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ మాజిద్, సూపర్వైజర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

'యూకే సంస్థ రాడాంక్స్‌తో ఆస్రా ఒప్పందం'

ఆస్రా ఫౌండర్ హబీబ్ సుల్తాన్ అలీ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్ నెస్ (ఆస్రా) సంస్థ యూకేకు చెందిన సంస్థ రాండాక్స్ తో మధ్యవర్తిత్వం ఒప్పందం చేసుకుందని ఆస్రా ఫౌండర్ అధ్యక్షులు హబీబ్ సుల్తాన్ ఆలీ వెల్లడించారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హబీబ్ సుల్తాన్ ఆలీ మాట్లాడుతూ ఈ ఏడాది సెప్టెంబర్ 13న సుప్రీంకోర్టు మధ్యవర్తిత్వంపై ఉత్తర్వులు ఇచ్చిందని, గ్లోబల్ ఇంటిగ్రేటెడ్ లీగల్ కేర్, మధ్యవర్తిత్వ సేవల్లో రాడాంక్స్ సంస్థ అగ్రగామీ అని, అలాంటి సంస్థతో ఆస్రా ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆస్రా సేవలు 10 రాష్ట్రాల్లో విస్తరించిందని తెలిపారు. అన్ని సివిల్, కమర్షియల్ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. జనవరి 18, 19 తేదీల్లో లండన్‌లోని హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో ఇంటర్నేషనల్ మీడియేషన్ కోర్స్ పై శిక్షణ కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. లా, ఇంజనీరింగ్ మొదలైన వాటిలో గ్రాడ్యుయేట్స్‌కు మధ్యవర్తిత్వ నైపుణ్యాలను అందించడమే తమ లక్ష్యమన్నారు. అనంతరం రాడాంక్స్ లిమిటెడ్ యూకే సంస్థ ఫౌండర్, సీఈవో డాక్టర్ రేణురాజ్ మాట్లాడుతూ మధ్యవర్తిత్వ శిక్షణ కార్యక్రమం ఆరు రోజులు 45 గంటల పాటు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, అన్ని స్టడీ మెటీరియల్ అందించబడిందని, కోర్సు పూర్తయిన తర్వాత ఏడాది వరకు పూర్వ విద్యార్థులందరికీ కొనసాగుతూ మద్దతు అందించబడుతుందన్నారు. ఈ కోర్సుకు ఫీజు 70 శాతం డిస్కౌంట్ ఇస్తామని, ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్రా స్టేట్ ప్రెసిడెంట్ వెంకటేశ్ గుప్తా, స్టేట్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ నాయక్, హైకోర్టు సీనియర్ న్యాయవాదులు కట్టమూరి శివకుమార్, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | డిసెంబర్ 23 2023 | www.navatelangana.com

పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు కేఎఆర్ డెవలపర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ కోసిక ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై పారిశుధ్య కార్మికులకు దుప్పట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ చలికాలంలో కార్మికుల అవస్థలను దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛందంగా ముందుకువచ్చి దుప్పట్లను అందజేసి నందుకు కేఏఆర్ డెవలపర్స్ అధినేత ఆరోగ్య రెడ్డిని ఆయన ఎంతగానో అభినందించారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, బిల్ కలెక్టర్ మంజుల, మున్సిపల్ సిబ్బంది కుమార్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఎంఓహెచ్‌ను కలిసిన డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

నూతనంగా సికింద్రాబాద్ పరిధిలోని తార్నాక డివిజన్‌కు ఏఎంఓహెచ్‌గా శుక్రవారం వెంకటరమణ పద వి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటరమణను గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డిను తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

చేనేత పట్టు ఉత్పత్తుల ప్రదర్శన షురూ



నవతెలంగాణ-బంజారాహిల్స్

గ్రామీణ హస్తకళా వికాస్ సమితి నేతృత్వంలో బంజారాహిల్స్ రోడ్ నెంబర్12లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన హ్యాండ్ టూహ్యాండ్ - సాంప్రదాయ చేనేత పట్టు ఉత్పత్తుల వస్త్ర ప్రదర్శనను వర్ధమాన నటి కార్తీక, నిర్వాహకులు జయెష్తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో సిల్క్,హ్యాండ్‌లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని, నేటికి వాటిపై వన్నె తగ్గలెదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని ఆమె తెలిపారు. నిర్వాహకులు జయెష్ మాట్లాడుతూ ఈ నెల 31వ తేది వరకు కొన సాగుతున్న ప్రదర్శనలో దేశంలోని 14 నగరాల నుండి చేనేత కారులు, చేతిపని బృందాలు తమ సిల్క్ హ్యాం డ్‌లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 50 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

ఓయూ సెంటనరీ హాస్టల్ విద్యార్థినీల సమస్యలు పరిష్కరించాలి



- ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ

నవతెలంగాణ-ఓయూ

ఓయూ సెంటినరి హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ఓయూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీ నారాయణకు వినతి పత్రం అందజేశారు. పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలు సెంటినరీ హాస్టల్లో సుమారుగా 700 పైగా విద్యార్థినీలు ఉంటున్నారు, అందులో గత నెల రోజుల నుండి నాణ్యమైన భోజనం వారికి పెట్టడంలేదన్నారు. రెండు రోజుల క్రితం నలుగురు విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ గురికావడంతో ఈ విద్యార్థినిలు గాంధీ ఆస్పత్రిలోలో వైద్య పరీక్షలకు వెళ్లారన్నారు. హాస్టల్ సిబ్బందికి, డైరెక్టర్ అధికారికి చెప్పిన కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇద్దరు విద్యార్థినీలకు హాస్టల్‌లో అనారోగ్యంతో ఉన్నారని, వారికి చికిత్స చేయిస్తున్నారన్నారు. కనీసం వారిని అధికారులు పరా మర్శించకపోవడం బాధాకరమన్నారు. సెంటనరీ హాస్టల్ డైరెక్టర్ కళ్యాణిలక్ష్మిని తొలగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. హాస్టల్లో విద్యార్థినిలకు లిఫ్ట్, వాటర్, పరిశుభ్రత, మౌలిక సదు పాయాలు వెంటనే కల్పించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, రవి నాయక్ ఉపాధ్యక్షులు రమాటేంకి శ్రీను, శ్రీకాంత్ విద్యార్థులు దుర్గా, స్రవంతి,సూరజ్, శివకుమార్, ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.

శ్వేత పత్రాలు కావు..కాంగ్రెస్ మోసపు కరపత్రాలు

- బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్



నవతెలంగాణ-ఓయూ

అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన శ్వేతపత్రాలు, కావని అవి మోసపు కరపత్రాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్ మండిపడ్డారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ..అదే మోసాలతోపాలనచేయాలని చూస్తుందన్నారు. నిరుద్యోగులకు రూ.4000 నిరుద్యోగ భృతి ఇస్తామని యూత్ డిక్లరేషన్ బహిరంగ సభలో స్వయంగా ప్రియాంకాగాంధీ ప్రకటించారని, డిప్యూటీ సీఎం బట్టి విక్ర మార్క మాత్రం అసెంబ్లీ సాక్షిగా అలాంటి హామీ ఇవ్వ లేదని బుకాయిస్తున్నారని పడాల సతీష్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అధికారం చేపట్టిన రేవంత్‌రెడ్డి వాటిని అమలు చేయడంలో విఫలమ య్యారని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాల విష యంలో స్పష్టమైన ప్రకటన చేయకుండా..శ్వేత పత్రాల పేరుతో పాలనను తప్పుదోవపట్టిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీతోపాటు, నిరుద్యోగ భృతి ఇవ్వాలని పడాల సతీష్ డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రజాక్షేత్రంలో ఎండగ డతామని సతీష్ హెచ్చరించారు.

కెమిస్ట్రీ విభాగంలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు



నవతెలంగాణ-ఓయూ

విద్య, సాంకేతిక అభివృద్ధి పట్ల వారి నిబద్ధతకు నిదర్శనంగా, అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారి సహకారంతో శుక్రవారం కెమిస్ట్రీ విభాగంలో ఒక అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారం భించారు.వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక సాంకేతికతకు అందించడం ద్వారా విద్యార్థులకు అభ్యాస అనుభవాన్ని పెంపొందించడం లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు హెడ్ ప్రొ.మనోహర్ చెప్పారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో కెమిస్ట్రీ హెడ్ బి. మనోహర్, కెమిస్ట్రీ బిఓఎస్ యు. ఉమేష్ కుమార్, డాక్టర్ విజయపాల్ రెడ్డి అండ్ డాక్టర్ నరసింహారెడ్డి, అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఎంవోఫాటల్ పాత్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య యొక్క భవిష్యత్తును రూపొందించడంలో సాంకేతికత, అత్యాధునిక కంప్యూటర్లు , సాఫ్ట్‌వేర్‌తో కూడిన ఈల్యాబ్ విద్యార్థులను శక్తివంతం చేయ డానికి, ఆవిష్కరణలను ప్రోత్సహిం చడానికివారి డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించడానికి సిద్ధంగా ఉందన్నారు. అరబిందో ఫార్మా అకడమిక్ రంగానికి తోడ్పడడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "విద్య ప్రగతికి మూల స్తంభమని, అధునాతన సాంకేతికతకు ప్రాప్యతను అందించడం రేపటి నాయకులలో పెట్టుబడి పెట్టడానికి మా మార్గమన్నారు. ఓయూలోని కెమిస్ట్రీ విభాగానికి చెందిన అధ్యాపకులు, విద్యార్థులు, నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబర్, అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారి ఆర్థిక మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నవ తెలంగాణ, కథనాలకు స్పందన

నవతెలంగాణ-ఓయూ

డిసెంబర్14న, పెరిగిన విద్యార్థినీల సంఖ్య సౌకర్యాలుఎక్కడా?, శుక్రవారం నెలలు గడుస్తున్నా.. వస తులు కరువుఅనే రెండు కథనాలకు ఓయూ అధికారులు స్పందించారు.శుక్రవారం ఓయూ ప్రధాన క్యాంపస్‌లో నిజాం కాలేజ్ విద్యార్థునీలకు వసతి గృహ సౌకర్యాలు కల్పించాలని ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం కొంత మంది విద్యార్థినీలు ఓయూ లేడీస్ హాస్టల్‌లో వసతి కల్పించినట్లు తెలిపారు. రానున్న రెండు లేదా మూడు రోజుల్లో సైఫాబాద్ సైన్సు కళ శాల వసతి గృహంలో ఉన్న నిజాం కాలేజ్ విద్యార్థునులను ఓయూ లేడీస్‌హాస్టల్‌కుతరలించే అవకాశం ఉందని తెలిపారు.

మూన్నాళ్ల ముచ్చటే .. అలంకారప్రాయంగా

తార్నాక ఫుట్ ఓవర్ బ్రిడ్జి

- రెండు కోట్లతో నిర్మించి, ప్రారంభించిన రెండు రోజులకే పనిచేయని లిఫ్టు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు,



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్ సైన్‌టైయిన్స్ స్కూల్ వద్ద గత 9 నెలల క్రితం సుమారు రూ.2 కోట్ల రూపా యలతో తార్నాకలోని "ఫుట్ ఓవర్ బ్రిడ్జి" నిర్మాణం చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ప్రజ ల సౌకర్యార్థం నిధులు విడుదల చేసి పనులు ప్రారంభిస్తే అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ పను లను పైపై మెరుగులతో ముగించారు. బ్రిడ్జి నిర్మాణం అనంతరంఅది ప్రారంభించిన రెండవ రోజు నుండి లిఫ్ట్ పనిచేయడం లేదని ఆగిపోయిందని పలువురు స్థానికులు తెలిపారు. అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు ఆ సమస్యను పట్టించుకోలేదని తెలిపారు. ప్రారంభించి ఆరు నెలలుగా వస్తున్న నేటికీ లిఫ్టు పనిచేయకపోవడంతో ప్రజలు ఎవ్వరు దానిని ఉపయోగించుకో కపోవడంతో అది నిరుపయోగంగా అలంకరప్రాయంగా మారింది.

ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు, స్కూల్ విద్యార్థులు

బ్రిడ్జి ప్రారంభం నుండి నేటి వరకు అధికారులు, ప్రజాప్రతినిధులు తీవ్రమైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, బ్రిడ్జిపై పర్యవేక్షణ కరువైందని ప్రజలు మండిపడుతున్నారు. తార్నాక-లాలాపేట్, మౌలాలి మార్గంలో ప్రయాణం చేసే ప్రజలు, ప్రయాణికులు ఉదయం, సాయంత్రం ఉద్యోగులకు, పాఠశాలలకు వెళ్లే సమయాలలో తీవ్రమైన ఇబ్బందులకు గురవు తున్నారని, ఆ ప్రాంతంలో ఇటివలే రెండు ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయని పలువురు స్థానికులు తెలిపారు. రోడ్డు దాటేందుకు వీలు లేకుండా పూర్తిగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో రోడ్డు దాటాలన్నా సుమారు అటు ఇటుగా అరకిలో మీటర్ మేర నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పాదాచారులు తెలిపారు. ఇక ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ భూమిపూజ వేళా స్థానికుల నుండి కొంతమేర వ్యతిరేకత , తరువాత నిర్మాణం పనులు కూడా పునాదిలో రాళ్ళు



ఉండటంతో, ఇతర కారణాలతో 3సంవత్సరాల సమయం పట్టగా, ఇక ప్రారంభోత్సవం కూడా ప్రజాప్రతి నిధుల మధ్య ప్రోటోకాల్ కారణం కొంత కాలం జాప్యం జరిగింది. ప్రజల ఇబ్బందులను, దృష్టిలో పెట్టుకొని బ్రిడ్జినీ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు. కానీ రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన బ్రిడ్జి లిఫ్ట్ ప్రారంభించిన రెండు రోజుల నుండి నేటి వరకు సుమారు 6 నెలలుగా పని చేయకపోయినా పట్టించుకునే నాథుడు కరువయ్యారని తెలియజేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి లిఫ్టుకి మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు స్థానికులు, పాదాచారులు కోరుతున్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి : సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్



బ్రిడ్జి ప్రారంభం నుండి నేటి వరకు స్థానిక ఎమ్మెల్యే అధి కారు లు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవ హరి స్తున్నారని, రెండు కోట్ల రూపా యలను బూడిదల పోశారని సీపీఐ సికిం ద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకొని లిఫ్ట్ మరమ్మ తులు చేపట్టి ప్రజలకు అందుబాటులో తీసుకురా వాలని ఆయన కోరారు. లేదంటే స్థానికులతో కలసి ఉద్యమిస్తామన్నారు.

విద్యుత్ అంతరాయలు కలుగుతున్న ప్రదేశాల్లో తనిఖీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

శుక్రవారం జూబ్లీహిల్స్ డివిజన్ బాలిరెడ్డి నగర్‌లోని జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి విద్యుత్ అంతరాయలు కలుగుతున్న ప్రదేశాల్లో తనిఖీ నిర్వహించారు. అనం తరం అధికారులతో అవసరం ఉన్న చోట ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేసేవిధంగా చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు లక్ష్మణ్ ఏ.ఈఫిల్మ్‌నగర్, నందఏ.డి.ఈ బంజారాహిల్స్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు దయ్యాల దాస్, రాములు, మహేష్,అనిల్, పాల్గొన్నారు.

40 నిమిషాల్లో చెవిటి, మూగ వ్యక్తి ఆచూకీ



నవతెలంగాణ-ఓయూ

తప్పిపోయిన కేవలము 40 నిమిషాల్లో చెవిటి, మూగ విద్యార్థి ఆచూకీని ఓయూ పోలీసులు కొనుగొని పలువురు ప్రశంసలు పొందారు. ఓయూ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మాణికేశ్వరినగర్‌కు చెందిన వరికుప్పల శివమణి(21) ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. శివమణి పుట్టుకతోనే చెవిటి మూగవాడు. గత కొన్ని నెలలుగా ఇంట్లో డిప్రెషన్‌కు లోనయ్యి ఇంట్లో ఉంటూ మనస్థాపానికి గురై పలుమార్లు చనిపోతానని తల్లితో అంటూ ఉండేవాడని వారి తల్లిదండ్రులు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం 3 -30 ఇంటి నుండి వెళ్లిపో యారు.వెళ్లి పోయిన శివమణి తన స్టేటస్‌లో రిప్ఇన్ అంటు పెట్టుకుని ఫోన్ స్విచ్చాఫ్ చేశారు. దీనితో కుటుంభ సభ్యులు ఓయూ పోలీసులను ఆశ్రయి ంచారు. ఓయూ పోలీసులు కేవలము 45 నిమిషాల సమయంలోనే మొబైల్ లోకేష్ ద్వారా సరూర్ నగర్ లో ఉన్న శివమణిని గుర్తించి కుటుంబ సభ్యు లకు అప్పగించారు. దీనితో అటు కుటుంబ సభ్యులు స్థానికులు ప్రశంసలు కురిపించారు.

డాక్టర్ కె.రమేష్‌బాబుకు శ్రీనివాస రామానుజన్ ఎక్సలెన్సీ అవార్డు 2023 ప్రదానం



నవతెలంగాణ-ఓయూ

అతి చిన్న వయసులోనే రామానుజన్ తన అమూల్య జీవితాన్ని గణితశాస్త్ర అభివృద్ధికి త్యాగం చేశారని ఓయూ జియోగ్రఫీ మాజీ హెడ్ ప్రొ.బి.లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జగద్వి ఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని ఓయూలో ఇంజనీరింగ్ గణిత శాస్త్రం విభాగం హాలులో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత విద్యార్థులు రామా నుజన్ స్ఫూర్తిని ఆధునిక భారతీయ విద్యార్థులు పరిశోధనలు పైనికి కూడా పుణికి పుచ్చు కోవాలన్నారు. అనంతరం టీవీ నటుడు షేక్ రేమతుల్లా మాట్లాడుతూ గణితం అంటే భయం విడాలని విద్యార్థులు రామానుజన్ చూపిన బాటను ఆదర్శంగా తీసుకొని సైన్స్ అండ్ టెక్నా లజీలో దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా గత 25 సంవత్సరాలుగా ఉస్మానియా యూనివర్సిటీలో గణిత శాస్త్ర విభాగం అధిపతిగా ఉంటూ ఎన్నో జాతీయ అంతర్జాతీయ పురస్కారాలను, గణితశాస్త్రంలో పరిశోధనలు ప్రసంగాలు చేసి గణిత శాస్త్రంలో ఎనలేని కృషి చేస్తున్న డాక్టర్ కె. రమేష్ బాబును "శ్రీనివాస రామానుజన్ ఎక్సలెన్సీ అవార్డు-2023" ప్రదా నం చేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం శాలువా, పూలమాల, జ్ఞాపకతో ఘనంగా సన్మానించి అవార్డును ప్రొ. జి లక్ష్మయ్య ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.తిరుపతి లెక్చరర్, కోఆర్డినేటర్ ఎం.కమ్ రాజు, బి.నీలవేణి, టి స్రవంతి, వి.అక్షయతో పాటు ప్రముఖ సంఘ సేవకులు కాశ మౌని శ్యామ రావు ముదిరాజ్, కళాశాల గణిత శాస్త్ర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల గణిత శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన

- లార్డ్స్‌స్కూల్‌లో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్‌లోని లార్డ్స్ స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శన శాలను లార్డ్స్ చైర్మెన్ సిద్దాల బీరప్ప ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన మోడల్స్ లార్డ్స్ స్కూల్ సత్తాను మరో సారి చాటి చెప్పింది. లార్డ్స్ చైర్మెన్ మాట్లాడుతూ " ఈ పోటీ ప్రపంచంలో ప్రపంచాన్నే శాసిస్తున్న గణిత శాస్త్ర ఆవశ్యకత గురించి విద్యార్థుందరికీ చక్కగా వివరించారు. లార్డ్స్ వైస్ చైర్మెన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే అపారమైన మేధస్సుతో భారత దేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత గురువులందరికీ, విద్యార్థిని, విద్యార్థులకు జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా విద్యార్థినులు వివిధ గణిత నమూనాలను ప్రదర్శించడం చూపరులను విశేషంగా ఆకర్షించింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్ కుమార్, ఇంఛార్జి వెంగల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కబడ్డీలో స్టేట్ లెవెల్ పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

- విద్యార్థి చంటిని అభినందించిన ప్రతాప్

నవతెలంగాణ-కంటోన్మెంట్

గిరిజన సంక్షేమ వసతి గృహంలో ఉంటూ మడఫోర్ట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి కొర్ర చంటి కబడ్డీలో స్టేట్ లెవెల్ ఆటల పోటీలకు ఎన్నికయ్యాడు . ఈ మేరకు శుక్రవారం కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పాఠశాల్లో ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థి చంటిని ఘనంగా సన్మానించి తనవంతుగా ట్రాక్ షట్ నగదు బహుమతిని ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాభివృద్ధి కోసం తన వంతు ఎల్లవేళలా కృషి చేస్తానని, సహాయ సహకారాలు అందిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల ఇన్‌ఛార్జి, ప్రధానోపాధ్యాయులు గణపతి శర్మ, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.



రేపు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

నవతెలంగాణ-కాప్రా

జన విజ్ఞాన వేదిక కాప్రా, మల్కాజిగిరి, కీసర మండల కమిటీల ఆధ్వర్యంలో బీపీ షుగర్ పేషెంట్స్ కోసం మెడికల్ క్యాంపును చక్రిపురంలోని చక్రిపురం క్రాస్ రోడ్ శ్రీ చక్రి విద్యానికేతన్ హై స్కూల్‌లో ఈ నెల 24న ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు నిర్వహిస్తున్నామని జన విజ్ఞాన వేదిక కాప్రా మండల కోశాధికారి జన్నిషా షేక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ మెడికల్ క్యాంపు లో బీపీ షుగర్ పేషెంట్‌లకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వారి సూచనల మేరకు మందుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని చక్రిపురం, కుషాయిగూడ, చర్లపల్లి, నాగారం, దమ్మాయిగూడ, రాంపల్లి తదితర ప్రాంతాల వారు ఉపయోగించుకోవాలని కోరారు ఇతర వివరాల కోసం 9989925997, 9700616679, 9959536083 ఫోన్ నెంబర్‌లను సంప్రదించవలసిందిగా సూచించారు.

కేటీఆర్ సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్లతో ఎమ్మెల్యే కేటీఆర్ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ పటిష్టంగా ఉన్నదన్నారు. ఎన్నికల ఫలితాలతో నిరాశ పడకుండా ప్రజల తరఫున ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చేలా బాధ్యతాయుతమైన ప్రతిపక్షపాత్రను నిర్వహించేం దుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిందని అయితే హామీలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువస్తామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులంతా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.

కేంద్ర మాజీ మంత్రి వర్ధంతిలో పాల్గొన్న భీమిడి జైపాల్ రెడ్డి..

నవతెలంగాణ-శామీర్ పేట



కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ దగ్గర వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తూంకుంట మున్సిపల్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొనివెంకటస్వామికి నివాళ్లర్పించారు.

మోడీ ప్రభుత్వం నిరంకుశ విధానాలు నశించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి
- పార్లమెంటు సభ్యుల సస్పెన్షన్ ఖండిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ





నవతెలంగాణ-కాప్రా

మోడీ ప్రభుత్వం నిరంకుశ విధానాలు నశించాలని సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి అన్నారు. పార్లమెంటు సభ్యుల అక్రమ సస్పెన్షన్ ఖండిస్తూ సీపీఐ(ఎం) కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసు నుంచి ఈసీఐఎల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ ర్యాలీకి కాప్రా సర్కిల్ కార్యదర్శి జి. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి మాట్లాడుతూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు ఉన్నప్పటికీ నూతన పార్లమెంటులోకి ఇద్దరు అగంతకులు లోపలికి ప్రవేశించి పొగ బాంబులతో నిరసన తెలియజేశారన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులు కర్ణాటక బీజేపీ ఎంపీ ద్వారా పాసులు పొంది పార్లమెంటు లోనికి ప్రవేశించారని చెప్పారు. అయితే వారిని అరెస్టు చేసినప్పటికీ పాసులు జారీ చేసిన సంబంధిత బీజేపీ ఎంపీ పై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీనిపై పార్లమెంటు సభ్యులు నిలదీయడంతో వారిని అక్రమంగా పార్లమెంటు నుంచి సస్పెన్షన్ చేయటం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని చెప్పారు. అత్యంత ప్రమాదకరమన్నారు. ఇలాంటి చర్యలను ప్రజాతంత్ర వాదులు చూస్తూ ఊరుకోరని ఉన్నారు. వెంటనే సమగ్రమైన విచారణ జరిపించి అందుకు సహకరించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అత్యంత నిరంకుశమైన పద్ధతుల్లో పార్లమెంటు సభ్యులను బహిష్కరించి మూడు బిల్లులు పాస్ట్ చేయించుకున్నారని.. ఇది అత్యంత భాషవికమైన చర్య అన్నారు. ప్రజాతంత్ర వాదులందరూ ఈ నిరంకుశ వైఖరిని ఖండించాలని కోరుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె చంద్రశేఖర్, కాప్రా సర్కిల్ కార్యదర్శి జి.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్. సంతోష్,ఎస్. శ్రీనివాస్ యాదగిరిరావు,పి.బి .చారి, ఎం. శ్రీనివాసరావు,బి వి సత్యనారాయణ, టి. నరసింహ, సోమయ్య చారి, శ్రీమన్నారాయణ, అరుణ్, శ్యామ్ రావు, శివరామ కృష్ణ, ఆర్ఎస్ఆర్ ప్రసాదు,జివి రావు, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేతలకు జ్ఞానోదయం కల్పించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

ఘట్కేసర్ : పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల యాదయ్య, పార్టీ మండల కార్యదర్శి ఎస్ సబిత అన్నారు. బీజేపీ నేతలకు ప్రజాస్వామ్య విలువలు తెలియ జేసీ జ్ఞానో దయం కల్పించాలని కోరుతూ శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిం చారు అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంపై రాజ్యాంగంపై నమ్మకం లేదన్నారు. ప్రజా స్వామ్య వ్యతిరేకిగా వ్యవహరిస్తున్నదన్నారు. పార్లమెంట్లో పొగ బాంబులు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవా లన్నారు . వారు హాల్లోకి రావడానికి ఎంట్రీ పాసులు ఇచ్చిన ఎంపీ ని సస్పెండ్ చేయాలి కానీ ప్రతిపక్ష పార్టీలైన (ఇండియా కూటమి) సభ్యులను సస్పెండ్ చేయడం అప్రజా స్వామిక చర్య అన్నారు. ఈ సంఘటన పై పార్లమెంట్ లో చర్చించడంతో బీజేపీ నైజం బయటకు వస్తుందని.. ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేశారని విమర్శించారు. నియంత పాలనకు చరమగీతం పాడడానికి ప్రజలను చైతన్యం చేస్తామని పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. దేశంలో ప్రజాస్వామ్యం కనుమరుగైపోయిందని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందన్నారు. పార్టీ మండల కమిటి సభ్యులు కడమంచి యాదయ్య, గుర్రం నాగమణి, బి సునీతాదేవి , దేవరకొండ బాల రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్లలో తలదూర్చి... అమాయకులపై దాడి

- ముగ్గురు నిందితుల రిమాండ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రభుత్వ భూముల్లో అక్రమంగా తలదూర్చుతూ అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ దాడికి పాల్పడిన నిందితులను జవహర్ నగర్ పోలీసులు రిమాండకు తరలించారు. ఈ ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సర్వే నెం. 173 అయ్యప్పసొసైటీలో నివసించే మనోహర్, ఓంప్రకాష్, నందమూరినగర్‌లో నివసించే అన్వర్‌లు ప్లాట్ల విషయంలో అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ సొమ్ము చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయ్యప్పసొసైటీలో ఈ నెల 10న ఓ ప్లాటు విషయంలో ఇది తమదంటూ అన్వర్, మనోహర్, ఓంప్రకాష్‌లు ఒకరి ఇంటిపైకి అకారణంగా వెళ్లి తల్లికొడుకులను అసభ్యంగా తిట్టి, కర్రలతో తీవ్రంగా కొట్టారు. వెంటనే బాధితులు జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసుకున్న పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండుకు తరలించామని తెలిపారు. నిందితులు మనోహర్, అన్వర్‌లు గతంలో భూవివాదాల్లో తలదూర్చినందుకు ఇప్పటికే పలు కేసులు ఉన్నాయన్నారు.

సెంట్రల్ ఫిల్మ్ సర్టిఫికేషన్ మెంబర్‌గా బుద్ధి శ్రీనివాస్



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడా గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధి శ్రీనివాస్‌ను కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్‌గా కేంద్ర ప్రభుత్వం నియమించిందని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తనపై నమ్మకంతో సెంట్రల్ ఫిలిం సర్టిఫికేషన్ బోర్డు మెంబరుగా నియమించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

25న కాప్రా పద్మశాలి సంక్షేమ సంఘం వార్షికోత్సవం

నవతెలంగాణ-కాప్రా

కాప్రా పద్మశాలి సంక్షేమ సంఘం 32వ వార్షికోత్సవం సందర్భంగా డిసెంబర్ 25వ తేదీ సోమవారం ఏస్ రావు నగర్ డివిజన్ మార్కండేయ నగర్ పద్మశాలి భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ వార్షికోత్సవంలో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొంటారు. హాజరవుతున్న ప్రముఖులలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, శాసన మండలి సభ్యులు ఎల్. రమణ, ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, ఇంజినీరింగ్ నిపుణుడు డాక్టర్ పుట్టా పాండురంగయ్య, ఇంజి నీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, సీబీటీడీ మాజీ ప్రిన్సిపాల్ డైరెక్టర్ డాక్టర్ సీరం సత్యనారాయణ తదితరులు పాల్గొంటారు. వార్షికోత్సవం సందర్భంగా సభ్యులు, స్త్రీలు, పిల్లలకు 23వ తేదీ శనివారం ఆటలపోటీలు నిర్వహిస్తారు. సోమవారం జరిగే ప్రత్యేక సమావేశంలో 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ, ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమ తులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సన్మానం, సాంస్కృతిక కార్యక్రమం, లక్కీ డిప్ బహుమతి కార్యక్రమం, పరిణయ పరిచయ వేదిక ఉంటాయని సంఘం అధ్యక్షులు బింగి సత్యనారాయణ కార్యదర్శులు వనం సత్యనారాయణ తెలిపారు.



శాంతికి చిహ్నం క్రిస్మస్

- ఏఎంఐ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, సీఈవో కిషోర్ దాసరి

నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రేమ, స్నేహ భావానికి క్రిస్మస్ చిహ్నమని ముఖ్యఅతిథిగా హాజరైన ఏఎంఐ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, సీఈవో కిషోర్ దాసరి అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో గల సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్‌లో శుక్రవారం కళాశాల ఆడిటోరియంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కిషోర్ దాసరి మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే క్రిస్మస్ వేడుకల్లో దేవుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ ఏం. రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ముఠా అరెస్ట్

నవతెలంగాణ- కుత్బుల్లాపూర్

ఒరిస్సా నుంచి పూణే వయా హైదరాబాద్ మీదుగా గంజాయి తరలిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. శామీర్ పేట్ పోలీసులు, మేడ్చల్ జోన్ ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో 272 కేజీల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మేడ్చల్ జోన్ డీసీపీ శబరీష్ తెలిపారు. శుక్రవారం పెట్ బషీరాబాద్ ఏసీబీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర పూణే నగరానికి చెందిన అప్ప సోలంకి, సత్ర జిల్లాకు చెందిన యోగేష్ రాజసింగ్ జాదవ్ (మెకానిక్), దినకర్ నారలి (రైతు), చరణ్ లాల్ సింధ (సెంట్రింగ్ వర్కర్), యోగిరాజ్ సంజయ్ మహెహాత్కర్ (రైతు), చైతన్య తుషార్ (స్టూడెంట్), రాహుల్ కాంతి లాల్ (స్టూడెంట్) లు ఒక జట్టు లాగా ఏర్పడి ఒరిస్సా నుంచి గంజాయిని సేకరించి మహారాష్ట్రలో పూనా నగరంతో పాటుగా దేశంలో ఉన్న ఇతర ప్రాంతాలలో అమ్మకాలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో వీరు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సంజు వద్ద 272 కేజీల గంజాయిని సేకరించి దానిని హైదరాబాద్ మీదుగా పూణేకు రెండు కార్లలో తరలించే యత్నం చేశారు. ఆదినుంచి వీరిపై గట్టి నిఘా పెట్టిన మేడ్చల్ జోన్ ఎస్ఓటీ పోలీసులు షామీర్ పేట్ పోలీసుల సహాయంతో అవుటర్ రింగ్ రోడ్డు టోల్‌గేట్ వద్ద నిందితులు ప్రయాణిస్తున్న కారులను ఆపి తనిఖీ చేశారు. తనిఖీలలో స్మగ్లర్లు తరలిస్తున్న గంజాయిని గుర్తించడంతో వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

అన్ని మతాలకు ప్రభుత్వం పెద్ద పీట



- జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

అన్ని మతాలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ లో మండల క్రైస్తవులకు క్రిస్మస్ కిట్టు లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ వెంకటేష్, తహశీల్దార్ అశోక్ కుమార్, నాగారం మున్సిపల్ చైర్మెన్ చంద్రారెడ్డి , దమ్మాయిగూడా మున్సిపల్ చైర్మెన్ వసూపతి ప్రణీత, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ కోర్టులో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



కుషాయిగూడలోని మల్కాజిగిరి కోర్టులో గురువారం రాత్రి ప్రీ క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ మధుసూదన్ రావు, జిల్లా అదనపు న్యాయమూర్తి కేడీ కిరణ్ కుమార్ ,రెండో అదనపు సివిల్ జడ్జి జీవి మహేష్ నాదు, మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి చిరాగ్ మెహతా హాజరై ప్రారంభించారు పలువురు మహిళా న్యాయవాదులు క్రిస్మస్ పాటలు పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట రామచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్, బాపిరెడ్డి, సునీత రాజ్, సుజాత, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'విద్యా జ్యోతి'లో ఘనంగా రామానుజన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని విద్యాజ్యోతి పాఠశాలలో శుక్రవారం గణిత ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి ప్రతిభను చాటి గణిత శాస్త్రంలో మెలకువలతో కూడిన ప్రాబ్ల మ్స్ ఎలా తీర్చాలో వివిధ నమూనాలలో ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గణితం భయంతో చూడవద్దని.. విద్యార్థులు గణితాన్ని ఇష్టం తో నేర్చుకోవాలని సూచించారు. పోటీ ప్రపంచంలో మెలుకువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నీలిమ, అనిల్ అయ్యం, లక్ష్మీనారాయణ వరప్రసాద్, ఉపాధ్యాయుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

శుభోదయ నగర్ లో మంచి నీటి పైప్ లైన్ లో వాటర్ ప్రెజర్ తక్కువ వస్తుందని స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వాటర్ వర్క్స్ ఏ ఈ రోహిత్ తో కలిసి వెళ్ళి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,సిబ్బంది పాల్గొన్నారు.
నవతెలంగాణ-కాప్రా



ఓట్లు వేయలేదనే కక్షతో ఇండ్లు కూల్చివేత

- కబ్జాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేయలేదని కక్షతో ఇండ్లు కూల్చే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ఘట్కేసర్ మండల్ కాచవని సింగారం గ్రామంలో నిరుపేదల ఇండ్లను కులుస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఎంపీపీ సంఘటన స్థలానికి వెళ్లి పేదలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘట్కేసర్ మండలంలో కబ్జాకు గురైన భూములలో నాయకుల హస్తం ఉన్నా వాటి జోలికి పోకుండా నిరుపేదల ఇండ్లను కూల్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పేదల జోలికి వెళ్ళొద్దని.. వెళ్తే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. కబ్జాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను, అధికారులను కోరారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస్వ రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ ముదిరాజ్, నాయకులు శివరాజ్ గౌడ్, దినేష్, మణికంఠ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గణితంపైనే ముడిపడి ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ

- పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ బాలసుబ్రమణ్యన్



నవతెలంగాణ-జవహర్‌నగర్

దేశ ఆర్థిక వ్యవస్థ గణితంపైనే ఆధారపడి ఉందని, గణితంపై పట్టు శాస్త్రీయ ఆలోచనలకు తొలిమెట్టు లాంటిదని, గణిత మేధావి రామానుజన్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ బాలసుబ్రమణ్యన్ పిలుపునిచ్చారు. శుక్రవారం బిట్స్ పిలానీ క్యాంపస్‌లో ఇండియన్ మ్యాథమెటిక్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలసుబ్రమణ్యన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే గణితంపై మక్కువ పెంచుకుంటే ఉన్నతంగా రాణిస్తారని, మెలకువలు ఎన్నో విజయాలకు దిక్సూచిగా మారుతుందని అన్నారు. గణితంలో ఫార్ములతో ఎంత కష్టమైన లెక్కలనైనా సులభంగా చేయవచ్చన్నారు. విద్యార్థులు భయం వీడి విజయతీరంవైపు ముందుకెళ్ళాలని సూచించారు. అనంతరం పలువురు విద్యార్థుల సందేహాలను నివత్తి చేశారు. ఈ వేడుకలకు దేశంలోని వివిధ యూనివర్సిటీలు, ఉన్నత విద్యాసంస్థల నుంచి అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు 300మంది హాజరయ్యారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక మంలో ఇండియన్ మ్యాథమెటిక్స్ సొసైటీ ప్రధాన కార్యదర్శి యం.యం. శిఖారే, కార్యదర్శి రాజశేఖర్, బిట్స్ పిలాని సంచాలకులు ప్రొఫెసర్ జి.సుందర్, గణిత శాస్త్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ పి.కె. సాహూ, వివిధ యూనివర్సిటీల అధ్యపకులు, పరిశోధన విద్యార్థులు, బిట్స్ పిలానీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలి



- కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని బీరప్ప గడ్డ ఈ సేవ వీధిలో పాస్టర్ జోసఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్‌లి వేడుకల్లో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ పాల్గొన్నారు. అనంతరం సెమి క్రిస్మస్ వేడుకల్లో జరిగిన ప్రేయర్‌లో వారు పాల్గొని అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరీ సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అందరూ ఘనంగా జరుపుకోవాలని, కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అన్ని పండుగలను అధికారికంగా నిర్వహించామని తెలిపారు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పండుగల పట్ల ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోవడంతో క్రైస్తవులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ చర్చల పాస్టర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, నవీన్ చారి, శ్యామ్, బాలు, తదితరులు పాల్గొన్నారు

పార్లమెంటులో పొగ బాంబు.. కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి



నవతెలంగాణ-శామీర్‌పేట

పార్లమెంటులో పొగ బాంబు దాడికి పూర్తి బాధ్యత బీజేపీ కేంద్ర ప్రభుత్వం వహించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నదని పార్టీ శామీర్‌పేట మండల బాధ్యులు కిష్టప్ప డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో వేసిన పొగ బాంబు పైన సమగ్ర చర్చ జరపాలని సీపీఐ(ఎం) శామీర్ పేట మండల భాద్యులు కిష్టప్ప ఆధ్వర్యంలో శుక్రవారం శామీర్ పేట మండల తహసీల్దార్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిష్టప్ప మాట్లాడుతూ పార్లమెంటులోకి అల్లరి మూకలు వచ్చి పొగ బాంబు వేయడంతో దేశ భద్రత పైన, దేశ రక్షణ పైన బీజేపీ డొల్లతనం బయట పడిందని పేర్కొన్నారు. అల్లరి మూకలకు పార్లమెంటు లోకి రావడానికి వారికి పాసులు ఇచ్చిన బీజేపీ ఎంపీని సస్పెండ్ చేయాలని, అతని సభ్యత్వం రద్దు చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నరేష్, పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

అభ్యర్థులు ఎన్నికల ఖర్చు వివరాలను చెప్పాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికలు-2023లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తన ఎన్నికల ఖర్చుల వివరాలను ఎన్నికల ఫలితాలు వెలువడిన 30 రోజుల్లోపు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌కు తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, వారి ఏజెంట్లకు ఎన్నికల ఖర్చుల వివరాలను సమర్పించే విషయంపై శుక్రవారం కలెక్టరేట్‌లో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అభ్యర్థులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి అభ్యర్థీ తన ఖర్చుల వివరాలు, బ్యాంకు నివేదిక, ఖర్చుల వోచర్లు, రషీదులు, నోటీసులను అభ్యర్థి స్వయంగా సంతకం చేసి సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వ్యయ నియంత్రణ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి శ్రీనివాసమూర్తి, సంబంధిత నియోజకవర్గాల సహాయ వ్యయ పరిశీలకులు కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు సైదులు, శ్యాంప్రకాశ్, అభ్యర్థులు, వారి ఏజెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని ఇంద్రాహిల్స్ కాలనీ, స్నేహ మోడల్ స్కూల్‌లో క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా, నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు. స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో, స్కూల్ పిల్లలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం కార్పొరేటర్ స్కూల్ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, స్నేహ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మమతరాజ్, కరస్పాండెంట్ ఎం.రాజు, పోశెట్టిగౌడ్, పాస్టర్స్ ఉమా జస్వాల్, బిషోప్ షామిల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి



- మాజీ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని మాజీ మంత్రి కేటీఆర్, కార్పొరేటర్ మేకల సునీత యాదవ్‌కు సూచించారు. ఇటీవల గ్రేటర్ పరిధిలో ఉన్న కార్పొరేటర్లు అందరితో మాజీ మంత్రి కేటీఆర్ సమావేశం అయ్యారు. డివిజన్‌లో వైస్‌గా ఉన్న కార్పొరేటర్లను వ్యక్తిగతంగా కలిసి సమస్యలపై ఆరా తీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలపై గల మెత్తని సూచించినట్లు కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ తెలిపారు.

మేదస్సు పెడితే మేధావులౌతారు



- బాపూజీ పాఠశాల కరస్పాండెంట్ చైర్మెన్, నవ్వా ప్రభాకర్ రావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుండే చదువులో మేధస్సు పెడితే భవిష్యత్తులో మేధావులు అవుతారని బాపూజీ హై స్కూల్ కరస్పాండెంట్ చైర్మెన్, నవ్వా ప్రభాకర్ రావు అన్నారు. శుక్రవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు జగద్గిరిగుట్ట పరిధి వెంకటేశ్వర నగర్‌లో గల బాపూజీ హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తలుచుకుంటే అసాధ్యాన్ని అసాధ్యం చేయగలరని తెలిపారు. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్‌ను స్పూర్తిగా తీసుకొని ఆ దిశగా చదవాలని విద్యార్థులను ఆకాంక్షించారు. ముందుగా విద్యార్థులు వారి ప్రతిభతో చేసిన పలు అంశాలతో కూడిన స్టాల్ ను తిలకించి అభినందించారు. కష్టపడి చదివే కంటే ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలదిహిస్తారన్నారు. విద్యార్థుల మనోభావాలకనుగుణంగా తమ పాఠశాలలో విద్యనందిస్తూ వారి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ప్రతి ఏడు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శెట్టిబలిజ కులస్తులకు అండగా ఉంటా



- రాష్ట్ర బీసీ కమిషన్ కార్పొరేషన్ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని శెట్టిబలిజ కులస్తులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని రాష్ట్ర బీసీ కమిషన్ కార్పొరేషన్ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం శెట్టిబలిజ సంఘం ముద్దుబిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో వై.ఎఫ్.సి.ఏ. సంఘ సభ్యులు నగరంలోని బీసీ కమిషన్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అంద చేశారు. అనంతరం పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని సంఘ సభ్యులతో కలిసి వారు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, శెట్టిబలిజ సంఘ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పదేండ్లుగా శెట్టిబలిజ కులస్తులు బీసీ జాబితాలో రిజర్వేషన్ కోల్పోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ పిల్లలకు విద్య, ఉపాధి, తోపాటు వివిధ రంగాలలో జరుగుతున్న నష్టాన్ని వారు బీసీ కమిషన్ చైర్మెన్ వకుళాభరణం కృష్ణ మోహన్‌కు వివరించారు. దీర్ఘకాలికంగా ఉన్న తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా బీసీ జాబితాలోకి చేర్చే విధంగా తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎఫ్‌సిఏ జంట నగరాల అధ్యక్ష, కార్యదర్శులు దంపనబోయిన శ్రీనివాస్, చెల్లిబోయిన ప్రసాద్, పూర్వపు అధ్యక్షులు దొమ్మేటి సత్యనారాయణ, లీగల్ కమిటీ సభ్యులు పివి. సత్యనారాయణ, కే.ఎల్.బి. కుమార్, వంపన సత్యనారాయణ, పితాని శ్రీనివాస్, దొమ్మేటి శ్రీనివాస్, పెచ్చెట్టి మురళి, రామకృష్ణారెడ్డి, కుడుపూడి భాస్కర్, రాయుడు గణపతి, గంగారపు పద్మ, సత్తిరాజుతదితరులు ఉన్నారు.

వివేకానంద హై స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు గణిత రంగేళి, గణిత క్విజ్, గణిత శాస్త్రవేత్తల చిత్రాల డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. గణిత శాస్త్రవేత్తల ఫోటో గ్యాలరీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గణితం అతని శ్వాస అని కొనియాడుతూ ...శ్రీనివాస రామానుజ న్ 20వ శతాబ్దపు గణిత శాస్త్రజ్ఞుల్లో ప్రసిద్ధుడు అన్నారు. ఇతను క్రీ.శ. 1887, డిసెంబరు 22న తమిళనాడులో కుంభకోణం అనే పట్టణానికి సమీపంలో ఈరోడ్ అనే గ్రామంలో అమ్మమ్మ ఇంట్లో జన్మించారు. రామానుజన్ తండ్రి కే.శ్రీనివాస అయ్యంగార్ ఒక చీరల దూకాణంలో గుమస్తాగా పనిచేసేవారు. ఈయన తంజావూరు జిల్లాకు చెందిన వాడు. తల్లి కోమలటమ్మాళ్ గృహిణి, అక్టోబర్ 1, 1892లో రామానుజన్ అదే ఊరిలో ఉన్న చిన్న పాఠశాలలో విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు. ఆయన గతాన్ని ఆయనకున్న గొప్ప జీవితాన్ని కొనియాడారు. ఇతని కృషికి గౌరవార్థంగా భారత ప్రభుత్వం డిసెంబరు 22న 'ఇండియన్ మ్యాథమెటికల్ డే' గా జరుపుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఎం.సునీత, వైస్ ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఫెయిత్, హూప్, లవ్ మినిస్ట్రీస్ పాస్టర్ ఇశ్రాయెల్ విక్టర్ అధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు స్వాగత్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. సంఘ సేవకుడు క్రైస్తవ నాయకుడు సెర్ల అనిల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. బెతెల్ ఫెలోషిప్ పాస్టర్ సుకుమార్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అదే విధంగా నైజీరియా నుంచి ఆండ్రూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ సందేశం అందచేశారు. ఈ సందర్భంగా విజయ రాణి, ఆనీ ఎలిజి బెత్, బ్లెస్సీ క్రిస్మస్ పాటలు ఆలపించారు. కంటత వాక్యాలు చెప్పారు. అనంతరం నిర్వహించిన కొరియో నృత్య ప్రదర్శన ఆహుతులను విపరీతంగా ఆకట్టుకుంది. అనంతరం నిర్వా హకులు 300 మందికి ప్రేమ విందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళ నాయకురాలు రమాదేవి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రత్నం లింగాల, క్రిస్మస్ తాత వేషంలో మోను, పాస్టర్ అమ్మ ఎస్తేర్, సంగీతం మాథ్యూ, ఉదయ్ రాయ్, రింకూ, సంఘ సభలు తదితరులు పాల్గొన్నారు.



ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని చంద్రమ్మ కాలనీలో గల విక్టోరిస్ టెంపుల్ చర్చ్ వారు నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి, ఏసుక్రీస్తు గొప్పతనం గురించి ప్రసంగించి, అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, వెంకటేష్, పాలయనమ్మ, పోశెట్టిగౌడ్, పాస్టర్స్ పి.ఇస్రాయిల్, ఎమ్.రాజు, ఎమ్.ఎమ్. సురేష్ కుమార్, చర్చ్ సభ్యులు తదితరులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి

పార్లమెంట్ భద్రతపై మాట్లాడని ఏకైక ప్రధాని మోడీ



జిల్లా కలెక్టర్ గౌతమ్‌కి సీపీఐ వినతిపత్రం అందజేత..

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పార్లమెంట్ భవనంలోకి చొరబడి కలర్ గ్యాస్‌లను విడుదల చేసిన ఘటన ద్వారా పార్లమెంట్ భవనం భద్రత వ్యవస్థ పూర్తిగా లోపించిందని దీని పై ప్రధాన మంత్రి, హోంమంత్రి పార్లమెంట్ సభ్యులు అడిగితె సమాధానం ఇవ్వకుండా 143 మంది పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం దేశ చరిత్రలో లేదని, సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్న ప్రధాన మంత్రి, హోంమంత్రిలు విల్లేనని కావున మీ ద్వారా మా నిరసన కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయాలని కోరుతూ శుక్రవారం సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి తరపున మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా.మహేష్ మాట్లాడుతూ పార్లమెంట్ భద్రత పైన మాట్లాడని ఏకైక ప్రధాన మంత్రి, హోంమంత్రి మోడీ, అమిత్ షా లేనని విమర్శించారు. పాస్ లు జరిచేసి అంత రచ్చకు కారణమైన బీజేపీ ఎంపీని సస్పెండ్ చెయ్యకుండా, దాడికి గల కారణాలు చెప్పండి అని అడిగిన వారిని సస్పెండ్ చేయడం విడ్డురమని అన్నారు. ప్రజల హక్కుల గురించి ఆలోచించకుండా నియంతగా పరిపాలిస్తే ప్రజలు తగిన బుద్ధిచెప్పుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి మీ ద్వారా వామపక్షాలు నిర్వహిస్తున్న నిరసన తెలియచేయాలని కలెక్టర్‌ని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ అధ్యక్షత వహించగా, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్రావు, కృష్ణమూర్తి, లక్ష్మీ, హరినాథ్ రావ్, జిల్లా నాయకులు శ్రీనివాస్, రాములు గౌడ్, గిరిజన సమాఖ్య నాయకురాలు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి : ఇండియా కూటమి పిలుపులో భాగంగా, మల్కాజిగిరి సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మల్కాజిగిరి చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కృపాసాగర్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశం లోకి కొంతమంది దుండగులు చొరబడి టియర్ గ్యాస్ లాంటి కలర్‌లోఉన్న వాయువును పార్లమెంట్ హాల్లో వదిలీ సభ్యులను స్పీకర్‌ను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వ హయాంలో కూడా పార్లమెంట్ హాల్లోకి బయటి వ్యక్తులు రాలేదు. పోలీసు సెక్యూరిటీ పకడ్బందీగా ఉండేది. కానీ BJP అధికారంలోకి వచ్చాక మోడి పాలన ఎంత లోపభూయిష్టంగా ఉన్నాది. పార్లమెంట్ సభ్యులకే రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇది అత్యంత దారుణం, దేశ భద్రతకు అత్యంత ప్రమాదం అని హెచ్చరించారు. దీని మీద వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని ప్రతి పక్ష పార్టీల MP లు ప్రస్తుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి కేంద్ర ప్రభుత్వం జవాబు చెప్పకుండా 145 మంది ప్రతిపక్ష సభ్యులులను నిర్దాక్షిణ్యంగా సస్పెండ్ చేశారు. ఇలా ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు, దేశ ద్రోహం కేసులు బనాయించి, నిరంకుశంగా అధికారం చలాయిస్తున్నాడు. ఈ విధానాలను యావత్ ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి ప్రసంగిస్తూ, మోడి పాలన దేశ ప్రజల మీద అనేక భారాలు మోపిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకురాలు మంగ, నాయకులు కామ్రేడ్ కొండల్, నజ్మా, రాజ లక్ష్మీ, స్వప్న, సరోజ, నర్సింగ్ రావ్, దాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు. కామ్రేడ్ శ్రీనివాస్ ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించారు.



సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కృపాసాగర్ మల్కాజిగిరి చౌరస్తాలో నిరసన కార్యక్రమం...

కుత్బుల్లాపూర్: పార్లమెంట్ సభ్యులను అప్రజాస్వామికంగా సస్పెండ్ చేసిన కేంద్ర బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ చర్యలను వ్యతిరేకిస్తూ శుక్రవారం ఉదయం 9 గంటలకు షాపూర్ నగర్ రైతు బజార్ నుండి సాగర్ హోటల్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి పాల్గొని మాట్లాడుతూ.. ఇటీవల పార్లమెంట్‌లో చోటు చేసుకున్న పొగ బాంబు ఘటనపై సమగ్ర చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. పార్లమెంటుకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష పార్టీల నోరు నొక్కేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. బీజేపీ వైఖరి ఎండగడుతూ ప్రశ్నిస్తున్న 141 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చెయ్యడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్య హక్కుల్ని కాలరాసే నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన ర్యాలీలో సీపీఐ నాయకులు శ్రీనివాస్, చంద్రకాంత్, ఎం నరసింహారెడ్డి, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, కామ్రేడ్ బి.సత్యం, రావుల స్వాతి పార్టీ నాయకులు కే. శీను, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సీపీఐ , సీపీఎం మండల కార్యదర్శిలు కీలుకానీ లక్ష్మణ్, స్వామి కుత్బుల్లాపూర్ మండల ఆధ్వర్యంలో...

బాలానగర్: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేశారు. పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే అని సీపీఐ(ఎం) బాలనగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, సీపీఐ జి. కృష్ణ, నాయకులు బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పార్లమెంట్లో పొగ బాంబులు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు హాల్లోకి రావడానికి ఎంట్రీ పాసులు ఇచ్చిన ఎంపీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే పొగబాంబుకు అవకాశం కల్పించిన ఎంపీని వెంటనే సస్పెండ్ చేయాలని లేకుంటే నియంత పాలన చరమగీతం పాడడానికి ప్రజలను చైతన్యం చేస్తామని వామపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశంలో ప్రజాస్వామ్యం కనుమరుగై పోయిందని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని, ఒంటెద్దు పోకడలతో దేశానికి చాలా ప్రమాదమని రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్, సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ, సీపీఎం, సీపీఐ నాయకులు కె. కృష్ణ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.కార్తిక్, రాజు, సుగుణ, ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) బాలనగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, సీపీఐ జి. కృష్ణ, కూకట్‌పల్లిలో నిరసన కార్యక్రమం...

డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆఫీసులో సెమీ క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం సెమీ-క్రిస్మస్ వేడుకలను అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సత్యం, ఇతర ఉద్యోగులతో కలిసి నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ టి.రఘునాథస్వామి హాజరై ఉద్యోగులతో కలసి కేక్ కట్ చేసి మాట్లాడారు. క్రిస్మస్ సందర్భంగా ఇక్కడ ఉన్నవారితో పాటు జిల్లాలో పనిచేసే ప్రతి ఆరోగ్యశాఖ ఉద్యోగికీ మేరీ-క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎక్స్‌టెన్షన్ మీడియా అధికారి అంజయ్య, డిప్యూటీ పారామెడికల్ అధికారి సింహారాజు, అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యం, కార్యాలయ సూపరింటెండెంట్లు పాలుభై ఈశ్వర్, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్లు గిరికాంత్, అనిల్, పద్మ, అన్నపూర్ణ, జూనియర్ అసిస్టెంట్లు రామ్ రెడ్డి, జేమ్స్ దాస్, శ్రీ చాంద్, అక్షయ్, సూపర్‌వైజర్స్ విజయ్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ (ఎన్‌ఎచ్‌ఎం) మంజుల, వారి సిబ్బంది, శ్రీ విద్య, నాగలక్ష్మి, నాగరాజు, కమల్, విజయ్, నాలుగో తరగతి సిబ్బంది బాలాజీ, సత్యనారాయణ, ప్రకాష్, అమరేశ్వరి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి



- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

పట్టణాభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందుకు తగినట్లుగా నిధులు విడుదల చేశారని, నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో అవసరమైన నిధులను ఎప్పటికప్పుడు కేటాయిస్తున్నారని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడలోని పూల్ బాగ్ కాలనీలో దక్షిణ మధ్య రైల్వే చొరవతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను రవీందర్ రెడ్డి స్థానిక సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. డివిజన్‌లో అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే సదుద్దేశంతో ఆదిశగా నిధులను అధికారులు వినియోగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫుల్ బాగ్ కాలనీ అధ్యక్షులు పి.సభాపతి రెడ్డి, సభ్యులు ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాజు, సుధాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్ఈసీ కళాశాలలో గణితోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

ప్రపంచ గణిత మేధావి పితామహుడు శ్రీనివాస రామానుజన్ 136వ జయంతిని పురస్కరించుకొని మైసమ్మగూడలో నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం గణితోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ గణితం ప్రపంచానికి వెన్నెముక లాంటిదని గణిత శాస్త్రంలో రామానుజన్ కృషి ఎంతో ఉందన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ఆర్.లోకనాథ మాట్లాడుతూ గణిత శాస్త్రంలో రామానుజన్ ఎప్పటికప్పుడు గణితంలో కొత్త విషయాలు కనుగొనే వారిని ద్వారా నూతన ఆవిష్కరణలు జరిగేవని తెలిపారు. నేటి తరం విద్యార్థులు కూడా తమ ఆలోచన పరిధి కూడా పెంచుకోవాలని అలాంటప్పుడే నూతన ఆవిష్కరణ వైపు అడుగులు వేయవచ్చుని తెలిపారు. ప్రపంచానికే గొప్ప గణిత శాస్త్రజ్ఞులు అందించిన ఘనత భారతదేశానికి దక్కింది అన్నారు. నూతన ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొ. సాయి కిరణ్మయి మాట్లాడుతూ గణితం లేనిదే జీవితం లేదని మన నిత్య జీవితంలో గణితం ఎంతగానో ఆధారపడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఇంజినీరింగ్ మొదటి సంవత్సర విద్యార్థులకు గణితం పై ప్రశ్న వినోదము, జస్ట్ ఎమినిట్ రూపకల్పన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కోశాధికారి జే. త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా ఆర్ లోకనాథం, ప్రొ.సాయి కిరణ్మయి కార్యక్రమ కన్వీనర్ సంధ్యారాణి, మహేంద్ర వర్మ సమన్వయకర్తలు శ్రీవిద్య, చైతన్య పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భావితరాల నిపుణులు నేటి విద్యార్థులే



- ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భావితరాలని నిపుణులు నేటి విద్యార్థులేనని ఆ దిశగా పట్టుదలతో చదివితే ప్రతిభావంతులౌ తారని త్రివేణి పాఠశాల (చింతల్ బ్రాంచ్) ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ చింతల్ త్రివేణి పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం పురస్కరించుకొని 'శ్రీనివాస రామానుజన్ గణితోత్సవ్' పేరుతో వేడుకలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన అధ్యాపక బృందంచే కలిసి ప్రారంభించారు. దీనిలో విద్యార్థినీ విద్యార్థులు గణితానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులు, శ్రీనివాస రామానుజన్ నెంబర్ 1729 , గ్రాఫికల్ నెంబర్ 1674 విశిష్టత, నమూనా ప్రదర్శన గణిత సంబంధ విషయ గ్రాఫికల్ నెంబర్ విశిష్టత ప్రదర్శించారు. గణిత శాస్త్రానికి సంబంధించిన గణిత క్విజ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే గణితం మీద ఆసక్తి కలిగి ఉండాలని, గణితంతో భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రాలు, అర్థం చేసుకోవడం చాలా సులభమని అన్నారు. గణిత దినోత్సవం రోజు త్రివేణి హై స్కూల్, త్రివేణి కిడ్స్ విద్యార్థులు ఉపాధ్యాయులు సహకారంతో 500 ప్రాజెక్టులు ప్రదర్శించడం ప్రశంసనీయమని విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కిడ్స్ ప్రిన్సిపల్ నళిని, సిఆర్‌ఓ వెంకట్రావు, క్యాంపస్ ఇన్‌చార్జి క్రాంతి, గణిత శాస్త్రం ఉపాధ్యాయులు చిన్నారావు, అనంతలక్ష్మి, శ్రీదేవి విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు గణిత శాస్త్ర దినోత్సవమును విజయవంతంగా నిర్వహించారు.

ఆలయంలో కల్యాణ మండపానికి శంకుస్థాపన



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరేకపూడి గాంధీ ,ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంభా మల్లికార్జున స్వామి దేవాలయంలో, నూతనంగా నిర్మిస్తున్న కల్యాణ మండపం శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన భూమి పూజా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కాశినాథ్ యాదవ్, భాస్కర్ రెడ్డి, జోగిపేట్ భాస్కర్, లింగయ్య, గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానంలో ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ- నాగోల్

అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి అధ్యక్షులు ప్రేమ్ కుమార్ గుప్త ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేట డివిజన్ మారుతీ నగర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం అయ్యప్ప స్వాముల నిత్య అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వహణ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 సంవత్సరాల నుండి మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్తా ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్తా, వెంకన్న, నారాయణ, రాజు, పవన్ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

కబ్జా చెరువును కాపాడాలని వినతి



నవతెలంగాణ - హయత్ నగర్

కబ్జా నుండి చెరువును కాపాడాలని కోరుతూ సీపీఐ నేతలు శుక్రవారం రంగా రెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని హత్తిగూడ చెరువులో సర్వే నెంబర్ 98,99 లో ఉన్న సుమారు మూడున్నర ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిందని ఆరోపించారు. దీంతో సుమారు 10కాలనీల నుండి వచ్చే వర్షపు నీరు చెరువులోకి వెళ్లకుండా నిలిచిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఆందోజు రవీంద్ర చారి, ఎల్బీనగర్ సీపీఐ నియోజకవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, సక్కు నాయక్ ఉన్నారు.

ఎస్ఎన్‌డీపీ పనులు పూర్తయితే ఇబ్బందులుండవు



● ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - నాగోల్

నాగోల్ డివిజన్‌లోని బండ్లగూడలో చేపట్టిన ఎస్ఎన్‌డీపీ నిర్మాణ పనులు సకాలంలో పూర్తయితే ఎంతటి భారీ వర్షం కురిసినా ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధి నాగోల్ డివిజన్‌లోని బండ్లగూడ ప్రధాన రహదారి వద్ద జరుగుతున్న ఎస్ఎన్‌డీపీ పైప్‌లైన్ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బండ్లగూడ తూము నుంచి వచ్చే వరదనీరును సఫీల్ గూడ వరకు ట్రంక్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం బండ్లగూడ ప్రధాన రహదారి దగ్గర వరకు ట్రంక్ లైన్ నిర్మాణం పూర్తి అయినట్లు చెప్పారు. అయితే ఈ రోడ్డు ప్రధాన రహదారి కావడంతో రోజుకు వేలాది వాహనాల నిత్యం రాక పోకలు జరుగుతుంటాయని, దీంతో ట్రంక్ లైన్ ముందుకు సాగాలంటే రోడ్డు తవ్వాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు రోడ్డు తవ్వడానికి అనుమతి ఇవ్వడం లేదన్నారు. అనంతరం ట్రాఫిక్ ఏసీపీతో ఫోన్లో మాట్లాడి ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని రోడ్డు తవ్వడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. స్పందించిన ఏసీపీ రోడ్డు తవ్వడానికి అనుమతి ఇవ్వడాని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ రోడ్డు కింద మంచినీటి పైప్ లైన్ ఉన్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ తవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాత్రి వేళల్లో కూడా పనులు చేయాలని కోరారు. ఈ లైన్ నేరుగా నాగోల్ చెరువులో కలుస్తుందని పేర్కొన్నారు. ఈ పనుల విషయంలో ప్రజలు కూడా అధికారులకు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, సతీష్, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిల అవసరాలను తీర్చడం అభినందనీయం

- మంత్రి సీతక్క
- పేద విద్యార్థినులకు లో దుస్తులు పంపిణీ
- మిషన్ భద్రతకు ఆపిల్ హోమ్ రియల్ నీడ్ ఇండియా ఫౌండేషన్ మద్దతు
- క్రిస్మస్ కార్నివాల్ ప్రారంభించిన మంత్రి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పేద విద్యార్థినుల అవసరాలను తీర్చుతూ, వారికి లో దుస్తులు అందించడం అభినందనీయమని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆపిల్ హోమ్ రియల్ నీడ్ ఇండియా ఫౌండేషన్, డాక్టర్ నీలిమ ఆర్య నేతృత్వంలో ఈ నెల 22, 23 తేదీల్లో ఓం కన్వెన్షన్ లాన్‌లో రెండు రోజుల క్రిస్మస్ కార్నివాల్, మిక్స్ అండ్ మింగిల్ ఈవెంట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా 2 లక్షల మంది ఆడపిల్లలకు ఇన్నర్‌వేర్‌లను అందించడం, మిషన్ భద్రత కోసం అవగాహన, మద్దతును పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ యాపిల్ హోమ్ రియల్ నీడ్ ఇండియా ఫౌండేషన్ బాలికల కోసం ఇన్నర్ వేర్స్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. మన దేశంలో, గ్రామాల్లో చాలా మంది ఎదుర్కొంటున్న పేదరికం, దుస్తుల కొరత గురించి తనకు తెలుసు అన్నారు. ముఖ్యంగా సవాళ్లతో కూడిన వాతావరణ పరిస్థితుల్లో ఇన్నర్‌వేర్ ధరించడం ప్రాముఖ్యతను వివరించారు. చలి, ఎండ, వర్షం నుంచి తమను తాము రక్షించుకోలేని వస్త్రాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ఆమె ఎత్తి చూపారు. చిన్న పిల్లల అవసరాలను తీర్చడంలో ఆపిల్ హోమ్ రియల్ నీడ్ ఇండియా ఫౌండేషన్ తీసుకున్న వినూత్న విధానాన్ని ఆమె ప్రశంసించారు. 5-13 ఏండ్ల వయస్సు గల పిల్లలకు ఇన్నర్‌వేర్ పంపిణీ చేసే ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గీతాంజలి-2 సినిమాకి చెందిన ప్రముఖ నటీనటులు, నిర్మాత కోన వెంకట్, కామెడీ కింగ్స్ అభినవ్ గోమఠం, పక్కీరాజ్, సత్యం రాజ్, ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, అందాల భామలు, నటీనటులు, నిర్మాతలు, బ్యూరోక్రాట్లు, ఇతర ప్రముఖులు ఈ వేడుకకు హాజరు కానున్నారు. సుమారు 100 మంది నిరుపేద బాలికలకు మంత్రి, పలువురు ప్రముఖులు వారి మొదటి ఇన్నర్‌వేర్‌లను బహూకరించారు.

ఖనిజ సంపద అన్వేషణలో కొత్త సాంకేతికతలు అవసరం



● గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి కాంతారావు

నవతెలంగాణ - నాగోల్

భూమి లోపల ఉన్న ఖనిజ సంపద అన్వేషణలో కొత్త సాంకేతికతల అవసరం ఎంతైనా ఉందని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఎల్ కాంతారావు అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని భారతీయ భూవైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ (జి.ఎస్.ఐ.టి.ఐ.) ఎం. ఎస్. కృష్ణన్ ఆడిటోరియంలో ఖనిజాల అన్వేషణలో కొత్త సాంకేతికతలు అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. మన దేశంలోని ఖనిజాల అన్వేషణ కార్యకలాపాలను వేగవంతం చేయడంలో నూతన యుగ సాంకేతిక పరిజ్ఞానాన్ని ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ.ఐ) మరియు మెషిన్ లెర్నింగ్ (ఎం. ఎల్) ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. జియోసైంటిఫిక్ డేటాను ప్రాసెస్ చేయడానికి సాంప్రదాయిక మార్గాలు సమయం తీసుకుంటాయని, ఖరీదైనవి మరియు కొన్నిసార్లు వాటి ఖచ్చితత్వంలో పరిమితం అని అన్నారు. ఏఐ, ఎంఎల్ వంటి కొత్త సాంకేతికత రావడంతో జియోలాజికల్ డేటా క్రమంగా పరిమాణం, విలువ, నాణ్యత, వైవిధ్యం మరియు తక్కువ సమయంలో లభిస్తుందని, కొత్త సాంకేతికతల రంగంలో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ), మెషిన్ లెర్నింగ్ (ఎం ఎల్) పద్ధతులు, అధిక-పనితీరు పాటుగా ఖనిజ సమూనాలను కనుగొనడంలో భవిష్యత్తులో ప్రభావవంతంగా ఉంటాయని నిరూపించబడ్డాయని పేర్కొన్నారు. ప్రభుత్వం, పిఎస్‌యులు, ప్రైవేట్ వాటాదారులని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ జీఎస్ఐ యొక్క నేషనల్ జియోసైన్స్ డేటా రిపోజిటరీ (ఎస్ జి డి ఆర్) ప్లాట్‌ఫామ్ నుండి విస్తారమైన జియోసైంటిఫిక్ డేటాను ఉచితంగా మరియు ఉత్తమంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఏఐ, ఎంఎల్‌లను ఉపయోగించి అన్వేషణ యొక్క పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి దేశంలోని వివిధ ప్రాంతాలలో ఇటువంటి 20 సదస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రావు తన ప్రసంగంలో అన్ని నోటిఫైడ్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీలు, అన్వేషణ రంగంలో పనిచేస్తున్న స్టార్టప్ క్లిష్టమైన ఖనిజాలు, పొటాష్ మరియు రహస్య నిక్షేపాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనికోసం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్ఐ తో కలిసి పని చేయాలని తదుపరి చర్యగా ఇటువంటి సదస్సు లను నిర్వహించడం కొనసాగించాలని కోరారు. జిఎస్ఐ డైరెక్టర్ జనరల్ జనార్దన్ ప్రసాద్ మాట్లాడుతూ మన దేశం యొక్క ఆర్థికాభివృద్ధిని పెంపొందించడంలో ఖనిజ అన్వేషణ యొక్క కీలక పాత్రను వివరించారు. ఏఐ, ఎంఎల్ మరియు డ్రోన్లు వంటి అధునాతన సాంకేతికతలను ఉపయోగించి భూమి లోపల దాగి ఉన్న ఖనిజ నిక్షేపాలను వెలికితీసే విలువైన సమయం ఆదా చేయాలన్నారు. ప్రత్యేకించి ఏఐ, భౌగోళిక నిర్మాణాల యొక్క డైనమిక్ పరిణామాన్ని, భౌగోళిక నిర్మాణాల యొక్క గత వైఫల్య చరిత్రను పునర్నిర్మించడానికి అనుమతించే సమయ భాగాన్ని జోడించడం ద్వారా 4D మోడలింగ్ ఉత్పత్తికి దోహదపడుతుందని, అన్వేషణ కార్యకలాపాలకు సహాయం చేసేందుకు తెలిపారు. ఏజెన్సీలు, ప్రైవేట్ వాటాదారులు, వర్క్‌షాప్ ఆన్వేషణకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను రూపొందించడంలో జీఎస్ఐ యొక్క నిబద్ధతను ప్రదర్శించడమే కాకుండా ఖనిజ అన్వేషణలో సహకార మరియు సాంకేతికతతో నడిచే భవిష్యత్తుకు వేదికగా నిలిచిందని భారతీయ భూ వైజ్ఞానిక సర్వే శిక్షణ సంస్థ ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ మహేష్ అన్నారు. వి.ఎల్. కాంతారావు హైదరాబాద్‌లోని సదరన్ రీజియన్‌లోని కెమికల్ ల్యాబ్లో గ్రాఫైట్ ట్యూబ్ అటామైజర్ అటామిక్ అబ్జార్‌ప్షన్ స్పెక్ట్రోమీటర్‌ను ఆవిష్కరించారు. మరియు భారతీయ భూవైజ్ఞానిక సర్వే శిక్షణ సంస్థ క్యాంపస్ ప్రధాన ద్వారం వద్ద అతి పెద్ద జాతీయ జెండాను కూడా ఆవిష్కరించారు. ఈ సదస్సులో సిఎమ్ డి రంజిత్ రథ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, డాక్టర్ అలోక్ పోరుహిరాజ్ (పోర్వాల్), ఐబిటి బాంబే వంటి ప్రముఖులు, హైదరాబాద్ జి ఎస్ ఐ ఎ డి జి అండ్ హెచ్ ఓ డి, సి. హెచ్. వెంకటేశ్వరరావు, జిఎస్ఐ ఉద్యోగులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిట్స్ పిలానీ విల్ప్‌తో గ్రీన్‌కో భాగస్వామ్యం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచంలోని ప్రముఖ ఎనర్జీ స్టోరేజ్, ట్రాన్సిషన్ ప్లేయర్‌లలో ఒకటైన గ్రీన్‌కో గ్రూప్, బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ పిలానీ వర్క్ ఇంట గ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్ విభాగంతో కలిసి తమ సిబ్బంది కోసం నిరంతర విద్యా ఎంపికలను అందించడానికి భాగస్వామ్యం చేసుకుంది. నిపుణుల బిట్స్ పిలానీ విల్ప్ అందించే అనేక డిగ్రీ/సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లలో దేనినైనా ఎంచు కోగలుగుతారు. ప్రత్యేకించి ఇంజినీరింగ్, టెక్నికల్, ఫంక్షనల్, మేనేజ్‌మెంట్ డొమైన్‌లలో...! గ్రూప్ ప్రెసిడెంట్ అండ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, గ్రీన్‌కో వ్యవస్థాపకుడు మహేష్ కొల్లి మాట్లాడుతూ 'భవిష్యత్ శక్తి నాయకులుగా మా ఉద్యోగులను అభివృద్ధి చేయడం, పెద్దదిద్దడం లక్ష్యంగా వివిధ బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఇతర సర్టిఫికేషన్ కోర్సుల కోసం బిట్స్ పిలానీ విల్ప్‌తో మా భాగస్వామ్యాన్ని ప్రకటించడం పట్ల మేం సంతోషిస్తున్నాం. ప్రముఖ సంస్థల ద్వారా ఉద్యోగులకు నిరంతర అభ్యాస అవకాశాలను అందించడాన్ని గ్రీన్‌కో విశ్వసిస్తుంది. ఈ సహకారం ఈ దిశలో మరో ముందడుగు. ప్రత్యేకించి అత్యున్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందించడంలో ప్రసిద్ధి చెందిన సంస్థ బిట్స్ పిలానీ. విస్తృత స్థాయి పాఠ్య ప్రణాళికతో ఈ కోర్సులు మా ఇంజనీర్లను సవాలు చేసే అసైన్‌మెంట్‌లను నిర్వహించడానికి, మాకు పోటీతత్వాన్ని నిర్ధారించడంలో సహాయపడతాయి' అని తెలిపారు.

హైదరాబాద్ డిపో -1లో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ - ధూల్ పేట్

ఆర్టీసీ హైదరాబాద్ డిపో-1లో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో డిపో మేనేజర్ బి. కృష్ణ రెడ్డి, ఏఎం(ట్రాఫిక్) స్వాతి, ఆఫీస్ సూపరింటెండెంట్ కుమారి, బిఎస్ రెడ్డి, జయంత్ కుమార్, రమేష్, చంద్రయ్య, నిఖిల్, ఈడబ్ల్యుటి ఎం వెంకన్న, కృష్ణయ్య, గ్యారేజ్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో గ్యారేజ్ ఏడీసి, సిబ్బంది, కండక్టర్లు మనోహర్, రవీందర్, జాన్ సుందర్, పిపి పాల్, మాణిక్యం, దివాకర్, డ్రైవర్లు రాము నాయక్, కె ఎస్ కుమార్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేద క్రిస్టియన్ మహిళలకు చీరల పంపిణీ



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్‌లో క్రిస్మస్‌ను పురస్కరించుకొని డివిజన్‌లోని పేద క్రిస్టియన్ మహిళలకు చీరలను శుక్రవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ రేణుక, అరుణ, మాధవి, సంతోషి, రూప, మమత, జయశ్రీ, కవిత, లక్ష్మీ బాయ్, మంజు, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

లార్డ్స్ స్కూల్‌లో గణిత దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - మీర్ పేట్

జిల్లెలగూడ లార్డ్స్ స్కూల్లో గణిత దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరి నిజ జీవితంలో గణితశాస్త్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గణిత శాస్త్రం లేకుండా మానవ మనుగడ అసాధ్యమని తెలిపారు. గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ జయంతిని గంట శాస్త్ర దినోత్సవంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన గణిత శాస్త్ర ప్రదర్శనలను, నమూనాలను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీలత, డీన్ సతీష్ కుమార్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేయాలని చూస్తున్న బీజేపీ

- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి భాస్కర్
- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-తుర్కయంజాల్



ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేయాలని బీజేపీ ప్రభుత్వం చూస్తున్నదని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపై ఉందని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, లోక్ సభ, రాజ్యసభల్లో 146 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ సీపీఎం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం సీపీఎం తుర్కయంజాల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో బీజేపీ ఎంపీ ఇచ్చిన పాసులతో పార్లమెంటులోకి చొరబడి పొగ బాంబులు వేయడం దారుణమని మండిపడ్డారు. దీనిని వ్యతిరేకిస్తూ సమగ్ర విచారణ జరపాలని, పార్లమెంటు భవనానికి, ఈ దేశానికి భద్రత కల్పించాలని ఇండియా కూటమి సభ్యులు కాంగ్రెస్, వామపక్షాలు ఇతర పార్టీల సభ్యులు ప్రశ్నించినందుకు 146 మంది పార్లమెంట్ సభ్యులను ప్రజా స్వామ్యానికి విరుద్ధంగా ప్రతిపక్ష పార్టీల ఎంపీలను సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. ప్రశ్నించిన ఎంపీలను శీతాకాల సమావేశాల వరకు సస్పెండ్ చేస్తున్నట్లుగా స్పీకర్ ప్రకటించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైతే పార్లమెంటు లోనికి పోవడానికి పాసులు ఇచ్చారో, లోపలికి ఎవరు అనుమతించారో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా.. ఎలా వచ్చారు అని ప్రశ్నించిన ప్రతి పక్షాలను సస్పెండ్ చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో పొగ బాంబు పేలుళ్లను పసిగట్టలేని బీజేపీ ప్రభుత్వం...ఈ దేశ భద్రత పట్ల ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. బీజేపీకి ఈ దేశం పట్ల ప్రేమ ఉన్నట్టుగా ప్రజలను నమ్మించడమే తప్ప దేశం పట్ల గాని, పార్లమెంట్ పై గాని ఎలాంటి ప్రేమ లేదన్నారు. బీజేపీ నాయకులు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడం కోసమే కావాలనే బీజేపీ నీచమైన పన్నాగాలు ప్రయత్నంలో భాగమే అన్నారు. పార్లమెంట్లో బాంబు వేసిన వారు తెలిసిన, గుర్తు తెలియని వ్యక్తుల బాంబులు వేసి నట్టు చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. ఏ ఎంపీ ద్వారా పాసులు ఇవ్వబడ్డాయి, వచ్చిన వారిని గుర్తించి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే 146 మంది ప్రతి పక్ష పార్టీల ఎంపీల సస్పెన్షన్ ఎత్తి వేయాలని అన్నారు. దేశభక్తి గురించి గొప్ప గొప్ప మాటలు మాట్లాడే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గాని, హోమ్ మంత్రి అమిత్ షా గాని కనీసం భద్రతపై నోరుమెదపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎంపీలు చేస్తే తప్పు కాదా? వారి తప్పును తప్పని అన్నందుకు సస్పెండ్ చేస్తారా? ఇది ఎక్కడి ప్రజాస్వామ్యం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది నియంతృత్వం పోకడలకు సంకేతమని, దీన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రజా స్వామిక వాదులు, లౌకిక శక్తులు అందరూ స్పందించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ నిరసనలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యదర్శి డి. కిషన్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం.ప్రకాష్ కారత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్, సీపీఎం మున్సిపాలిటీ నాయకులు సత్యనారాయణ, జే. ఆశోకాం, కె శారద, ఎం.యాదగిరి, బి.శంకరయ్య, పండి జంగయ్య, శ్రీధర్, హనుమంత్ రెడ్డి, బీరప్ప, మధుకర్ రెడ్డి, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు



నవతెలంగాణ - చైతన్యపురి

మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పటోళ్ల సబిత ఇంద్రారెడ్డిని శుక్రవారం శ్రీనగర్ కాలనీలోని ఆమె నివాసంలో ఆర్.కె.పురం డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు లిక్కి ఉర్మిళా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబితక్కు శుభాకాంక్షలు తెలియజేశారు.

అడ్వాన్స్‌డ్ గ్రో హెయిర్, గ్లో స్కిన్ క్లినిక్ ప్రారంభం



నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురంలోని అష్ట లక్ష్మి దేవాలయం కమాన్ వద్ద ఉన్న బహేటీ స్క్వేర్‌లోని వెస్ట్ సైడ్ పై అంతస్తులో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన అడ్వాన్స్‌డ్ గ్రో హెయిర్, గ్లో స్కిన్ 5వ క్లినిక్‌ను శుక్రవారం కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రాధా ధీరజ్ రెడ్డి, గ్రో హెయిర్ ఫౌండర్ శరత్ వెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధా ధీరజ్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న అలవాట్లు, జీవన శైలికి ప్రతి ఒక్కరిలో జుట్టు రాలడం సమస్య పెరిగిపోయిందన్నారు. ఇలాంటి సమస్య కోసం చెన్నై ఆధారిత సంస్థ గ్రో అత్యాధునిక చికిత్సల ఇక్కడ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయ మన్నారు. అనంతరం అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్ క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్ శరత్ వేల్ జై మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 37 క్లినిక్‌లు కలిగి ఉన్న తాము 2024 డిసెంబర్ నాటికి వంద క్లినిక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హెయిర్ గ్రోత్ చికిత్సలతో పాటు మైక్రో బ్లేడింగ్, లిప్ మైక్రోపిగ్మెంటేషన్, బలాష్ లిఫ్ట్ ఆండ్ ఎక్స్‌టెన్షన్లు, లేజర్ హెయిర్ తొలగింపు వంటి కొన్ని ప్రీమియం సౌందర్య చికిత్సలను కూడా అందిస్తున్నామన్నారు. ప్రాంచైజ్ భాగస్వాములు సివియన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, హరిణ్య గౌని, శ్రీధర్ పురుషోత్తం మాట్లాడుతూ హెయిర్ గ్రోత్, హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్, పి ఆర్ పి ప్రో, లేజర్ హెయిర్ థెరపీ, గ్రోహెయిర్ కాస్మెటిక్ సిస్టమ్ వంటి క్లినికల్, నాన్-క్లినికల్ చికిత్సలతో జుట్టు తిరిగి పెంచడం కోసం యు ఎస్ ఎఫ్ డి ఏ ఆమోదించిన అధునాతన సేవలను అందిస్తున్నాం అన్నారు.

మిషన్ లెర్నింగ్ పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రతిభను మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని పలువురు సాంకేతిక నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ తట్టిఅన్నారంలోని శ్రేయస్ ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగు రోజుల పాటు జరిగే హాండ్స్ ఆన్ వర్క్ షాప్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్. మధుసూదన్ ఆధ్వర్యంలో మిషన్ లెర్నింగ్ మీద అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సెమినార్‌లో ఉస్మానియా యూనివర్సిటీ, నిజాం కళాశాల, గూగుల్ ఇండియా మొదలగు సంస్థల నిపుణులు పాల్గొని మిషన్ లెర్నింగ్ ద్వారా నూతన ఆవిష్కరణలు ఎలా చేయగలరు అనే అంశాలపై సంక్షిప్తంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ అనంతుల హృదయ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్. సాగర్, ఫ్యాకల్టీ, ఏవో. రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారి హత్య కేసులో ఏడుగురి అరెస్ట్



నవతెలంగాణ-సంతోష్‌నగర్

రియల్ ఎస్టేట్ వ్యాపారి హత్య కేసులో ఏడుగురి నిందితులను శుక్రవారం ఐఎస్‌సదన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నాలుగు కత్తులు, మూడు హెూండా యాక్టివా ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. ఐ.ఎస్.సదన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సౌత్, ఈస్ట్ జోన్ డీసీపీ బిరదరాజు రోహిత్ రాజు, అదనపు డీసీపీ మనోహర్, సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్, సీఐ మహేష్ నిందితుల వివరాలను వెల్లడించారు. రామచంద్రానగర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ తారీఖ్ అలీ(39) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. మహ్మద్ మహమూద్ మజర్ అలియాస్ చోటు, షేక్ ముబీన్ అలియాస్ షేక్ ముబీన్, బబీబ్ ఖాన్, మహ్మద్ అఫ్రోజ్ సిద్దికీ, ఖలీద్ ఉస్మాన్ అన్సారీ, మహమూద్ అమీర్, అబ్దుల్ అమీర్‌లు ప్రజల వద్ద రేషన్ బియ్యాన్ని తక్కువ ధరలకు కొనుగోలు చేసి, బీదర్ పాటు పలు ప్రాంతాల్లో అధిక ధరలకు అక్రమంగా విక్రయిస్తుంటారు. ఈ క్రమంలో రేషన్ బియ్యం వివాదం ఈ ప్రణాళిక నెల రూ. 1 లక్ష చెల్లించాలని మహ్మద్ తారీఖ్ అలీ వేధింపులకు గురి చేశాడు. దీంతో అతనిని ఎలాగైనా హత్య చేయాలని నలుగురు పథకం వేశారు. ఇందులో భాగంగా ఈ నెల 19న తెల్లవారు జామున ఉదయం 3 గంటల సమయంలో రామచంద్రానగర్‌లోని తారీఖ్ అలీ ఇంటి వద్దకు చేరుకున్నారు. అక్కడ తారీఖ్ అలీ తన ఇంటి ముందు యాక్టివా వాహనంపై కూర్చొని మొబైల్ చూస్తుండగా....దుండగు లు ముసుగులు ధరించి కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేసి పారిపోయారు. మృతుని సోదరుడు సాధిక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా ఈ నెల 21న సాయంత్రం 4 గంటల సమయంలో సంతోష్‌నగర్ బర్కాస్ ఎ షా దర్గా శ్మశాన వాటిక వద్ద నిందితులు ఉన్నారని విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని నిందితులను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఈ కేసులోని మైనర్ బాలున్ని జువైనల్ హోమ్‌కు తరలించారు. మహ్మద్ తారీఖ్ అలీ రెయిన్ బజార్ అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో హత్య కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
6
శనివారం | డిసెంబర్ 23, 2023 | www.navatelangana.com

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



● కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జింఖానా గ్రౌండ్‌లో హైదరాబాద్ జిల్లా యువజన ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ యువత దేశానికే వెన్నుముకలాంటి వారని, చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గెలుపు ఓటములు సమంగా స్వీకరించి లక్ష్యసాధనలో ముందుకు వెళ్లాలని యువతకు కలెక్టర్ సూచించారు. యువత స్పష్టమైన అవగాహనతో మంచి సమర్థతతో వారి లక్ష్యాలను సాధించాలని కోరారు. జిల్లాలో యువతకు భవిష్యత్తులో మంచి ప్రణాళికలు చేసి వారికి సహకరిస్తామని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలలో పాల్గొనడానికి వచ్చిన యువ కళాకారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా యువజన, క్రీడా అధికారి సుధాకర్ రావు, జాతీయ యువజన అవార్డు గ్రహీతలు భగవాన్ దాస్, వెంకటేష్ గౌడ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లకు చెక్కులు అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో



ట్రాన్స్‌జెండర్లు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేందుకుగాను ప్రభుత్వం వారికి రుణాలు మంజూరు చేస్తూ అండగా నిలుస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ట్రాన్స్‌జెండర్లు ప్రేమ, చిట్టి మహతి, వాద్యత్ అఖిలేష్ రాజపుత్‌లకు ఆర్థిక పునరావస పథకం కింద ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ నగదు మొత్తాన్ని స్వీకరించిన ట్రాన్స్‌జెండర్లు వారి జీవనోపాధి కోసం ఉపయోగించుకొని వారి కాళ్లమీద నిలబడి సమాజంలో ఆదర్శంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి రాజేందర్ పాల్గొన్నారు.

నగరంలో 2 శాతం పెరిగిన క్రైమ్ రేట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

గతేడాదితో పోల్చితే నగర కమిషనరేట్ పరిధిలో 2శాతం క్రైమ్ రేట్ పెరిగింది. శుక్రవారం బంజారాహిల్స్‌లోని ఐసీసీసీలో ఏర్పాటు చేసిన నగర నేర వార్షిక నివేదికలో నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు.

- నగరంలో మహిళలపై 12 శాతం నేరాలు పెరిగాయి.
- గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 19 శాతం లైంగికదాడుల కేసులు పెరిగాయి.
- గత ఏడాదితో పోలిస్తే చిన్నారులపై 12శాతం నేరాలు తగ్గాయి.
- వరకట్నం హత్యలు మూడు జరుగగా, వరకట్నం వేధింపులు, ఇతర వేధింపుల కారణంగా 15 మంది బాధిత మహిళలు మృతి చెందారు.
- నగరంలో లైంగిక దాడులు కేసులు 403 నమోదకాగా, 121 కిడ్నాప్‌లు జరిగాయి.
- గతేడాది 1623 మంది మహిళలు వేధింపులకు గురికాగా, ఈ ఏడాది ఆ సంఖ్య 1524గా నమోదైంది.
- 24,821 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.
- వివిధ కేసుల్లో జరిగిన నష్టం విలువ రూ.38 కోట్లు, పాగొట్టుకున్న సొత్తులో 75శాతం రికవరీ చేశారు.
- 9 శాతం దోపిడీలు పెరిగాయి.
- రోడ్డు ప్రమాదాలు 2,637, హత్యాయత్నాలు 262, చోరీలు 91 నమోదయ్యాయి.
- 13 కేసుల్లో 13 మందికి జీవిత ఖైదీ శిక్షలుపడగా, 63 నేరస్తులకు శిక్షలు పడ్డాయి.
- ఈ ఏడాది 83 డ్రగ్ కేసుల్లో 241 మంది అరెస్ట్ చేశారు.
- గత ఏడాది తో పోలిస్తే ఈ ఏడాది 11శాతం సైబర్ నేరాలు పెరిగాయి.
- ఇన్వెస్టమెంట్ స్కీమ్‌ల ద్వారా 401 కోట్లు మోసాలు చోటుచేసుకున్నాయి.
- మల్టీలెవల్ మార్కెటింగ్ రూ. 152 కోట్లు మోసం చేయగా, ఆర్థిక నేరాలు 10 వేల కోట్లుకు పైగా మోసం చేశారు.
- ల్యాండ్ స్కామ్ లల్లో 245 మంది అరెస్ట్ అయ్యారు.
- 18 మందిపై పీడీ యాక్టు నమోదు చేశారు.
- సైబర్ క్రైమ్స్ నేరాలకు పాల్పడిన 650 మందిని అరెస్ట్ చేశారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE:: R.R.DISTRICT AT: L.B.NAGAR. I.A.NO. 812 OF 2019 IN O.S.No. 2184 of 2019.

Between:
1.D.Venkateswarlu S/o Ramaiah, A/a 42 yrs, Occ; Pvt.Job R/o.2-12 6, Penjarla road, Kothur Village & Mandal, RR District.
2.M.Satyanarayana Reddy S/o Janga Reddy, A/a 55 yrs, Occ; Business, R/o.H.No. 23-62/B, Madhura Nagar, Shamshabad Mandal, RR District.
3.Adla Shaker S/o Laxmaiah,A/a 37 yrs, Occ: Agril., R/o.H.No.1-46, Nanajipur village, Shamshabad Mandal, RR Dist.
4.A.Laxmaiah S/o Chennaiah, A/a 62 yrs, Occ: Agril., R/o.H.No.1-46, Nanajipur village, Shamshabad Mandal, RR Dist.
...Petitioners/ Plaintiffs.
And
R.Narsing Rao & others.
...Respondents/ Defendants

To,
R5.Uppala Krishnaiah S/o Venkat aiah, A/a.71yrs, Occ: Business, R/o.Kamsanipally village, Farooq nagar Mandal, RR District.
R6.Uppala Ramesh S/o Venkat aiah, A/a 64 yrs, Occ: Business, R/o.193/93, Kamsanipally village, Farooqnagar Mandal, RR District.
R7.Uppala Ashok S/o late Venkat aiah, A/a 54 years, Occ;Business, R/o.193/93, Kamsanipally village, Farooqnagar Mandal, RR District.

Please take notice that the Plaintiffs herein filed the above suit against you and others for declaration of title and to declare the Judgment and decree in OS 1414/2004 of III Addl. senior Civil Judge, RR Dist., and regd. sale deed No. 1617/2011 is null and void in respect of suit schedule property. The said suit posted to **10-01-2024** for your appearance.

Therefore you are hereby informed that to appear before the Hon'ble I Addl. Senior Civil Judge, R.R. District at LB Nagar, on **10-01-2024 at 10.30 A.M,** either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

SUIT SCHEDULE A PROPERTY
All that the agricultural land in Sy.No. 59/A1 adm., Ac. 0-36 gts., situated at Nanajipur village, Sham shabad Mandal, Ranga Reddy District bounded by: **NORTH:**Nala, **SOUTH:**Agricultural land of Vijjam ma, **EAST:**Agricultural land of Bikshapathi, **WEST**: Agricul tural land of B.Laxmamma & Rajamma. Rajamma.

SUIT SCHEDULE B PROPERTY
All that the agricultural land in Sy. No. 59/A1 adm., Ac. 0-36 gts., situated at Nanajipur village, Shamsha bad Mandal, Ranga Reddy District bounded by: **NORTH:** Nala. **SOUTH:** Agricultural land of Vijjamma. **EAST:**Agricultural land of Bikshapathi. **WEST** : Agricultural land of B.Laxmamma & Rajamma

SUIT SCHEDULE C PROPERTY
All that the agricultural land in Sy.No. 59 adm., Ac. 1-20 gts., situated at Nanajipur village, Shamsha bad Mandal, Ranga Reddy District bounded by: **NORTH:**Land of Bheemaiah, **SOUTH:**Agricultural land of Anji Reddy, **EAST:** Agricultu ral land of Bikshapathi, **WEST:** Agricultural land of Bal Reddy,

SUIT SCHEDULE D PROPERTY
All that agricultural land in Sy.No. 59 adm., Ac. 1-00 gts., situated at Nanajipur village, Shamshabad Mandal, Ranga Reddy District bounded by: **NORTH:**Land of Bheemaiah,**SOUTH:**Agricultural land of Anji Reddy.**EAST:** Agricult ural land of Bikshapathi. **WEST:** Agricultural land of Bal Reddy,

(BY ORDER OF THE COURT)
G.SUDHAKAR REDDY,
Advocate
Plot No. 131, Sairam Nagar Colony, Champapet, Hyderabad-79, Counsel for the Plaintiffs.
Cell: 9848470673

IN THE COURT OF THE HON'BLE PRINCIPLE DISTRICT AND SESSIONS JUDGE MEDCHAL-MALKAJGIRI DIST AT: MALKAJGIRI E.P.NO: 9/2022

Ch Ashok Reddy son of unknown -R2 and **Ch.Yashoda** wife of **Ch Ashok Reddy**-R3, both are R/O H NO: 1-7-167/1, Kamala Nagar, Ecil, Hyderabad -62.

This is to inform you that **Sri R Shiva Shankar Rao son of Lakshmi Narasaiah** R/O H NO 9-114/18, Vijayapuri colony, Nagaram Village, Keesara Mandal , Medchal-Malakj giri District and **Y Narasimha son of Lakshmi Narayana** R/O MIG 43, HB Colony, Moula Ali, Hydera bad -40 filed claim petition for adjudication of their claim and dismiss the petition of attachment of Doct no 1799/08 which was pledged to Union Bank Of India, Dr As Rao Nagar and it is registered pledge no is wide no 4524/09 which belongs to R3 and took house loan. Whereas the R1 DHr M/S Margadarsi Chits (P) Ltd, Dr As Rao Nagar made to pass orders by Hon'ble arbitrator in the year 2014 to put in prohibition list with sub register of Keesara without verification of document whether it was pledged to anyone early.

Hence the Hon'ble court passed order on **04/12/2023** in publishing in dairy newspaper and posted the suit on **8/1/2024.** Therefore you are hereby informed to attend either personally or through your counsel with all the records to defend the case on **8/01/2024 at 10:30 AM** without fail, otherwise the case will be heard in your absence and decide.

//By order of PDJ//
R.V Subbarao
Advocate
H.no 5-14-115, Indira Nagar Colony Moula Ali, Hyderabad -40

PUBLIC NOTICE

The general public are hereby informed that **(1) Sri P.Siddhartha S/o Late P.Suresh Babu (2) Smt. P.Kannamba W/o Late P.Suresh Babu**, has approached M/s Shriram Finance Ltd, **Shalibanda Branch, Hyderabad** for depositing their title deeds under registered **Sale Deed vide Doc. No. 4282/ 2019 Dt:- 07-09-2019** by way of equitable mortgage in respect of schedule property for securing their future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) Seven** days from today, failing which the loan amount will be sanctioned to **(1) Sri P.Siddhartha S/o Late P.Suresh Babu (2) Smt. P.Kannamba W/o Late P.Suresh Babu** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF PROPERTY
All that part and parcel of **Flat No-301,** bearing municipal No **H-No:- 1- 8-720/A/12 (PTIN No. 10901 47407)** admeasuring **1050.Sq.ft** including common areas together with undivided share of land admeasuring 39.00Sq.yds out of 936 Sq.yds in the complex " Lalitha Jyothi Apartments" Situated at Nallakunta, Hyderabad Telangana State and Bounded as follows:

Boundaries of Entire Land
NORTH : Joint wall and Neighb ours Building
SOUTH : 60'ft wide Road
EAST : Joint wall of T.A.V Murthy' s Building
WEST : P.Satynarayana Reddy's Building

Boundaries of Flat No:- 301:-
NORTH : Stair case & Flat No:-302, **SOUTH :** Open to Sky
EAST : Open to Sky
WEST : Open to Sky

For Nomos Vistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE 1 st ADDL. JUNIOR CIVIL JUDGE AT: RAJENDRANAGAR O.S.No. 551 of 2023

Between :
1.Saidupally Shyamala, W/o.Late. Saidipally Anantha Reddy, A/a 57 yrs Occ:Household,R/o.H.No.6-5-27,Babul Reddy Nagar,Rajendra nagar, Ranga Reddy Dist.-500077.
2.Saidupally Baskar Reddy, S/o. Late.Saidipally Anantha Reddy,A/a 45 yrs,Occ:Business,R/o.H.No.6-5-33/3/1, Babul Reddy Nagar, Katte dan, Rajendranagar, Ranga Reddy Dist.-500077.
3.Kalva Rajitha, W/o.Kalva Sridar Reddy,D/o.Late.Saidipally Anantha Reddy,A/a39yrs,Occ:Household, R/o.H.No.11-69, SankapallyGuda, Shabad,RangaReddy Dist-509217.
4.Vishnuvardhan Reddy Saidupally S/o.Late.Saidipally Anantha Reddy A/a38 yrsOcc:Business, R/o.H.No. 6-5-27,Babul Reddy Nagar, Kate dan Rajendranagar,Ranga Reddy Dist.-500077
.....Plaintiffs
And
1.The Tahsildar,Rajendra Nagar Mandal R.R.District.
2.All Concerned
.....Defendants

NOTICE
The plaintiffs herein have filed the above suit for declaration to declare them as legal heirs of late Saidipally Anantha Reddy S/o late Saidipally Bheem Reddy against all concerned (D2). The Hon'ble Court was pleased to order for substitute service for any objections from anybody and posted the matter to **19-01-2024.**
Hence, if any one got any objections are requested to appear before the above said Hon'ble Court **at 10:30 a.m. on 19-01-2024,** either personally or through your authorised counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated as per law. Hence, this notice.

(BY ORDER OF THE COURT)
(P.RAJU BABU)
ADVOCATE
Upparpally, Hyderabad
9392466070

IN THE COURT OF THE HON'BLE IV Addl. JUNIOR CIVIL JUDGE -cum- XV AMM: Medchal – Malkajgiri district At: Kukatpally - Court Complex O.S.NO. 924 OF 202

Between:
Punjab National Bank
Kukatpally Branch, Hyderabad
.....Plaintiff
AND
D-1.M/s.Gowtham cabs(Firm No. 2343/2011)
D-2.Donagam Venkatesh Goud S/o.D.Narender Goud
D-3.Mr.Donagam Mahesh Goud S/o.S/o.D.Narender Goud
D-4.Mr.Niranjan Goud (Guarantor) all are O/oPlot.No.109/1,Dattatreya Colony,YellammaBanda, Kukatpally, Hyd-72.
.....Defendants

NOTICE
Please take notice that the Plaintiff FILED BY THE suit for recovery of money under U/S 26 ORDER VII RULE 1 & 2 OF CPC against the defendants/Respoampndent of you and Hon'ble court Registered the case under O.S. NO. 924 of 2022.
The Hon'ble court was pleased to order notice through paper publication to the Defendant/Respondent D1 to D4 and posted to case **28.12.2023 at 10.30 AM** for the appearance of the above Defen dant/Respondent M/s. Gowtham cabs - D1, Donagam Venkatesh Goud S/o D. Narender Goud, D - 2, Mr. Donagam Mahesh Goud S/o. S/o D. Narender Goud, D - 3, & Mr. Niranjan Goud (Guara ntor) – D - 4.
Therefore, the above of you are hereby informed to appear either in person or through Advocate before the Hon'ble IV Addl Junior Civil Judge Court -cum- XV AMM, Medchal – Malkajgiri district, at Kukatpally - court complex, Prashanth Nagar I.E, Kukatpally, Hyderabad on the above said date, failing which you will be set ex party and the O.S. No. 924 of 2022 will be preceded against you in your absence. Order of the Hon'ble Court.

S.V. RAMAKRISHNA,
ADVOCATE -
o/o F/403, SVsVJ Mansion, KPHB colony, Kukatpally, Hyderabad-72
Mobile: 99408076065

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, SANGAREDDY DISTRICT AT: SANGA REDDY O.S.NO. 65 OF 2023

Between:-
Seri Sudhakar Reddy and others
.....Plaintiffs
And
Smt.Seri Laxmamma and others
.....Defendants

To,
D-8.P.Devender Rao S/o: P.Raje shwar Rao, aged about: 66 Years, Occ: Business, R/o: Plot No.322, Kamalapuri Colony, Hyd
D-10.P.Vasudeva Reddy S/o:Late P.Joga Reddy, agedabout:65Years, Occ:Business, R/o:H.No.2-19-90, Kalyanpuri Colony, Uppal, Hyd
D-11.K.Narahari S/o: Late Lakshmi narayana, aged about: 75 Years, Occ: Business,R/o:Flat No.2, Venkat Residency, Huda Colony, Chandanagar, Hyd
D-18.M/s.Snigdha InfraOffice# Plot No.296, Ravindra Co-operative Housing Society, Kakateeya Hills Madhapur, Hyderabad. Represent ed by its Managing Partner, J.Jaga dish S/o: JSR Das, aged about:39 Years, Occ: Business, R/o:Plot.No. 45,H-Block, MadhuraNagar,Hyd-38

Take notice that, the above named Plaintiffs filed the above suit for partition and Separate possession against you and others, and suit is stands posted to **29-01-2024** for your appearance.
Therefore you are hereby informed to be present on **29-01-2024 at 10-30a.m.,** before the above said Court either in person or through an Advocate, failing which the matter will be decided against you as per the Law.

(BY ORDER OF THE COURT)
M. NARSINGH RAO
Advocate
H.No.9-58/1, Hanuman Nagar Colony, Shankarpally Municipality, Shankarpally, R.R.District.
Cell No: 9440017511

IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT., AT: L.B.NAGAR. O.S.No. 2184 of 2019.

Between:
1.D.Venkateswarlu S/o Ramaiah, A/a 42 yrs, Occ; Pvt.Job R/o.2-12 6, Penjarla road, Kothur Village & Mandal, RR District.
2.M.Satyanarayana Reddy S/o Janga Reddy, A/a 55 yrs, Occ; Business, R/o.H.No. 23-62/B, Madhura Nagar, Shamshabad Mandal, RR District.
3.Adla Shaker S/o Laxmaiah,A/a 37 yrs, Occ: Agril., R/o.H.No.1-46, Nanajipur village, Shamshabad Mandal, RR Dist.
4.A.Laxmaiah S/o Chennaiah, A/a 62 yrs, Occ: Agril., R/o.H.No.1-46, Nanajipur village, Shamshabad Mandal, RR Dist.
.....Plaintiffs.
And
R.Narsing Rao & others.
.....Defendants

To,
R5.Uppala Krishnaiah S/o Venkat aiah, A/a.71yrs, Occ: Business, R/o.Kamsanipally village, Farooq nagar Mandal, RR District.
R6.Uppala Ramesh S/o Venkat aiah, A/a 64 yrs, Occ: Business, R/o.193/93, Kamsanipally village, Farooqnagar Mandal, RR District.
R7.Uppala Ashok S/o late Venkat aiah, A/a 54 years, Occ;Business, R/o.193/93, Kamsanipally village, Farooqnagar Mandal, RR District.

Please take notice that the Plaintiffs herein filed the above suit against you and others for declaration of title and to declare the Judgment and decree in OS 1414/2004 of III Addl. senior Civil Judge, RR Dist., and regd. sale deed No. 1617/2011 is null and void in respect of suit schedule property. The said suit posted to **10-01-2024** for your appearance.

Therefore you are hereby informed that to appear before the Hon'ble I Addl. Senior Civil Judge, R.R. District at LB Nagar, on **10-01-2024 at 10.30 A.M,** either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

SUIT SCHEDULE A PROPERTY
All that the agricultural land in Sy.No. 59/A1 adm., Ac. 0-36 gts., situated at Nanajipur village, Sham shabad Mandal, Ranga Reddy District bounded by: **NORTH:**Nala, **SOUTH:**Agricultural land of Vijjam ma, **EAST:**Agricultural land of Bikshapathi, **WEST**: Agricul tural land of B.Laxmamma & Rajamma.

SUIT SCHEDULE B PROPERTY
All that the agricultural land in Sy. No. 59/A1 adm., Ac. 0-36 gts., situated at Nanajipur village, Shamsha bad Mandal, Ranga Reddy District bounded by: **NORTH:** Nala. **SOUTH:** Agricultural land of Vijjamma. **EAST:**Agricultural land of Bikshapathi. **WEST** : Agricultural land of B.Laxmamma & Rajamma

SUIT SCHEDULE C PROPERTY
All that the agricultural land in Sy.No. 59 adm., Ac. 1-20 gts., situated at Nanajipur village, Shamsha bad Mandal, Ranga Reddy District bounded by: **NORTH:**Land of Bheemaiah, **SOUTH:**Agricultural land of Anji Reddy, **EAST:** Agricultu ral land of Bikshapathi, **WEST:** Agricultural land of Bal Reddy,

SUIT SCHEDULE D PROPERTY
All that agricultural land in Sy.No. 59 adm., Ac. 1-00 gts., situated at Nanajipur village, Shamshabad Mandal, Ranga Reddy District bounded by: **NORTH:**Land of Bheemaiah,**SOUTH:**Agricultural land of Anji Reddy.**EAST:** Agricult ural land of Bikshapathi. **WEST:** Agricultural land of Bal Reddy,

(BY ORDER OF THE COURT)
G.SUDHAKAR REDDY,
Advocate
Plot No. 131, Sairam Nagar Colony, Champapet, Hyderabad-79, Counsel for the Plaintiffs.
Cell: 9848470673

IN THE COURT OF THE HON'BLE IIAdl JUNIOR CIVIL JUDGE, MEDCHAL - MALKAJ-GIRI DISTRICT : AT MEDCHAL O.S.NO. 423 OF 2022

BETWEEN:
M/s.IDBI Bank Limited,
Registered Office at IDBI Tower, World Trade Complex, Cuffe Parade, Mumbai-400005 and a branch office at #NCL Ganga, Sy.No.88/AAAE, Opp: Zee Family Dhaba, Pet Basheerabad, Quth bullapur, Hyderabad-500055, represented by its Power of Attorney Holder Mr. Indal Das, S/o. Jodhan Das, Aged 35 years, Occ: Branch Head, R/o. Hyderabad.
.....Plaintiff
AND
Mr. Gunugunta Pradeep Kumar S/o. Gunugunta Subba Rao, Aged major, Occ: Business Flat No.515, Trident Grande Kompally, Hyderabad - 500010.
ALSO AT:
Mr. Gunugunta Pradeep Kumar S/o. Gunugunta Subba Rao Aged major, Occ: Business Flat No.102, Vinamratha Classic, Road No.1, Alkapuri Colony, Rama krishnapuram,Kothapet, Hyderabad- 500035, Telangana.
...Defendant

Please take notice that the above named plaintiff bank has filed above suit against you, for recovery of its **Rs.4,96,186/-** and also along with subsequent interest you are here by summoned to appear in the above court on 2.1.2024 at 10:30 A.M. for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

//BY ORDERED OF THE COURT//
Sd/-
V.SURESH BABU
Advocate
F.No.104, Padmaja Residency, Cto Colony, kothapet, Hyderabad -35.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR I.A.NO.186 OF 2020 IN O.S.NO.107 OF 2020

Between:
Sri.T.Anand Kishore Singh
.....Petitioner/Plaintiff
And
Sri Gaddam Babaiah & 5 others
...Respondents/Defendants

To,
Sri.K.V.Shridhar Reddy, S/o late Krishna Reddy, aged about 57 ys, Occ: Business, R/o H.No.3-6-237/1,Flat no 403.R.K.Residency, Him ayathnagar,Street No.15. Hyd-29
.....Respondent No.6
/Defendant No.6

The petitioner/plaintiff has filed the above numbered I.A to grant ad interim injunction of the in favour of the petitioner and against the respondents, their henchmen. agents, restraining them from interfering with the petitioner peaceful possession over the plot bearing No.84 in Survey nos.2, 3 4 and 5, Hathiguda village i.e.. the petition schedule property, pending disposal of the suit. The I.A stands posted to **09-01-2024** for your appearance in person or through duly appointed Advocate at **10-30 A.M** and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/-
(S.MUJIB KUMAR)
Advocate, High Court, Telangana State, Counsel for the Plaintiff
H.No:16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyd-36

IN THE COURT OF HON'BLE IV ADDL DIST.JUDGE (M.A.C.T.) AT NIZAMABAD O.P. No. 279 of 2023

Between:
Puppala Chandana
Petitioner
Anugu Vijay Kumar & (3)others
...Respondents

To,
Gondla Sangameshwarlu S/o Gondla Bethaiah, Occ: Owner of the crime vehcle Breeza car bearing No. TS-08-HP-2409, R/o Plot No.727, Mogulamma Colony, Near Water Tank, Yellammabanda, Kukatpally, Medchal, Telangana
...Respondent No.2

Whereas, the above named petitioner has filed the above O.P. U/s 166 (i) (a) of M.V. Act R/W Rule 455 of A.P.M.V. Ru les for grant of compensation on accoun t of injury to the petitioner in a motor ve hicle accident occurred on 26-12- 2022 between 16:30 to 17:00 P.M. at Dharmaram-B village of Nizambad, Telangana State.

Take notice that the above case is posted on 27-12-2023 for the appearance before the Hon'ble Court of IV Additional District Judge (M.A.C.T), at Nizamabad, Telangana at 10:30 A.M on the above said date and time. You have to appear in sharp in person or by pleader, failing which the above case will be heard and decided in your absence and will be set exparte.

// BY ORDER OF THE COURT //
Date: 23-12-2023
Place: Nizamabad
Puppala Vijay Kumar
Advocate for Petitioner

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR I.A.NO 346 OF 2020 IN O.S. NO. 107 OF 2020

Between:
Sri.T.Anand Kishore Singh
.....Petitioner/Plaintiff
And
Sri Gaddam Babaiah & 5 others
...Respondents/Defendants

To,
Sri.K.V.Shridhar Reddy, S/o late Krishna Reddy, aged about 57 ys, Occ: Business, R/o H.No.3-6-237/1,Flat no 403.R.K.Residency, Him ayathnagar,Street No.15. Hyd-29
.....Respondent No.6
/Defendant No.6

The petitioner/plaintiff has filed the above numbered I.A to grant ad interim injunction in favour of the petitioner and against the respondents, their henchmen, agents, their men, any other person or persons claiming through them and restraining from alienating or creating charge/encumbrances over petitioner plot bearing No.84 in Survey nos.2, 3 4 and 5. Hathiguda village i.e., the petition schedule property, pending disposal of the suit. The I.A stands posted to **09-01-2024** for your appearance in person or through duly appointed Advocate at **10-30 A.M** and if you fail to so appear, the matter will be decided on merits, in your absence

(BY ORDER OF THE COURT)
Sd/-
(S.MUJIB KUMAR)
Advocate, High Court, Telangana State, Counsel for the Plaintiff
H.No:16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyd-36

IN THE COURT OF THE HON'BLE IV Addl. JUNIOR CIVIL JUDGE -cum- XV AMM: Medchal – Malkajgiri district At: Kukatpally- Court Complex O.S.NO. 857 OF 2022

Between:
Punjab National Bank
Kukatpally Branch, Hyderabad
.....Plaintiff
AND
Mr.Mohammed Arif S/o.Sri.Mohammed Afzal, R/o.H.No.22-58, Giri Nagar, IDPL colony Near Govt. School, Quthbullapur, Ranga Reddy District – 500 037
.....Defendant

NOTICE
Please take notice that the Plaintiff FILED BY THE suit for recovery of money under U/S 26 ORDER VII RULE 1 & 2 OF CPC against the defendant/Respondent of you and Hon'ble court Registered the case under O.S. NO. 857 of 2022.
The Hon'ble court was pleased to order notice through paper publication to the Defendant/Respondent and posted to case **28.12.2023 at 10.30 AM** for the appearance of the above Defendant/ Respondent Mr. Mohammed Arif S/o. Sri. Moham med Afzal.
Therefore, the above of you are hereby informed to appear either in person or through Advocate before the Hon'ble IV Addl Junior Civil Judge Court -cum- XV AMM, Medchal – Malkajgiri district, at Kukatpally - court complex, Prasha nth Nagar I.E, Kukatpally, Hydera bad on the above said date, failing which you will be set ex party and the O.S.No.857 of 2022 will be preceded against you in your absence. Order of the Court.

S.V. RAMAKRISHNA,
ADVOCATE -
o/o F/403, SVsVJ Mansion, KPHB colony, Kukatpally, Hyderabad-72
Mobile: 99408076065

PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram Finance Limited, Habsiguda Branch Hyderabad, is dealing with financing business in the course of business **SRI.ADAMA JITHENDER REDDY S/O.A.HANUMANTH REDDY** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e..

SCHEDULE OF THE PROPERTY
All that the Piece and Parcel Of the Land Bearing Plot No.278 Eastern Part, admeasuring 200.Sq. Yards., Or equivalent to 167.22., Sq.Mtrs., forming Part of Survey No.60, in Ward No.8, Block No.3, situated at Sree Ramana Colony of KARMANGHAT VILLAGE, Saroornagar Revenu Mandal, Ranga Reddy Disrict under G.H.M.C. Within the limits of L.B. Nagar Circle T.S., Registration at Sub - Registrar office L.B.Nagar and bounded by:
NORTH :PLOT NO.273,
SOUTH:50'WIDE ROAD,
EAST:PLOT NO.277.
WEST :PLOT NO.278 WESRERN PART.
security for the loan availed by him, If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within **7 days** from the date of this publication or else our client will proceed with the transaction.

K NAGA SRI VALLI
ADVOCATE
HIG II Block No..8, Flat no.5 Baghlingampally, Hyderabad-44
Email: Nagasri valli@yahoo.co.in
Mobile: 9395375845

IN THE COURT OF HON'BLE I ADDL.CHIEF JUDGE : CITY CIVIL COURTS AT : SECUNDERABAD OS.NO. 92 OF 2018

Between :
Mr.M.Kaushik Reddy & others
.....Plaintiffs
And
M.Janardhan Reddy died per Lrs
....Defendants

To
D3. M. Venkat Rao, S/o. Late M. Janaradhan Rao, Aged Major, Occ: Business,
D4. M.Rajashekar, S/o. Late M. Janaradhan Rao, Aged Major, Occ: Business,
D5. M.Srinivas Rao,S/o. Late M.Janaradhan Rao, Aged Major, Occ: Business,
D6.Symutha,D/o.Late M. Janaradhan Rao, Aged Major, Occ: Business,
D7. Sobha Rani, D/o. Late M.Janaradhan Rao, Aged Major, Occ: Business,
D8.Sashikala, D/o. Late M.Janaradhan Rao, Aged Major, Occ: Business, All R/o.10-2-4, East Maredpally, Secunderabad 500 026.

Whereas the plaintiff has instituted a suit against you under Order (37) of the Code of Civil Procedure, 1908 for Rs. 4,22,07,231/- with interest, you are hereby summoned to cause an appearance to be entered for you, within 10 days from the service hereof in default whereof the Plaintiffs will be entitled after the expiration of the said period of 10 days to obtain a decree for any sum not exceeding the sum of Rs.4,22,07,231/- and costs to gether with such interest, if any as the Court may order.

If you cause an appearance to be entered for you the plaintiff will thereafter serve upon you a summons for judgement at the hearing of which you will be entitled to move the Court for leave to defend the Suit.

Leave to defend may be obtained if you satisfy the Court by affidavit or otherwise that there is a defence to the suit on merits or that it is reasonable you should be allowed to defend.

//BY ORDER OF COURT//
Sd/-
M/S DMA Advocates
DAMODAR MUNDRA,
DINESH K GILDA,
G RAVINDRA KUMAR,
MAYUR MUNDRA ,
Advocates
102,II Floor, KGN Plaza, Street No.8, Himayatnagar, Hyderabad-29.

IN THE COURT OF THE HON'BLE ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR O.S.NO.107 OF 2020

Between:
Sri T.Anand Kishore Singh
......Plaintiff
And
Sri Gaddam Babaiah & 5 others
.....Defendants

To,
Sri.K.V.Shridhar Reddy, S/o late Krishna Reddy, aged about 57 yrs. Occ: Business, R/o.H.No.3-6-237/1,Flat no 403,R.K.Residency, Him ayathnagar, Street No.15, Hyd-29
......Defendant No.6

The plaintiff has filed the above numbered suit for declaration of title to document No.2821/2008 and consequential relief to declare null and void registered sale deed No.7311 of 2019 executed by the defendants 1 to 5 infavour of the defendant No.7 in respect of the suit schedule property as null and void and not binding the plaintiff and General Power of Attorney document No.7315/2019 executed by the defendants 1 to 5 infavour of the defendant No.6 dated **20-11-2019** and same is registered SRO Hyderabad-East (Hayathnagar), Ranga Reddy District in respect of the suit schedule property as illegal, null and void and not binding on the plaintiff and to grant perpetual injunction against the defendants, their men, or workers servants, G.P.A. Holder (s), agents, assignees and representatives, or any other person (sd) claiming through them from interfering with the plaintiff's peaceful possession and enjoyment of over the plot bearing No.84 in Survey nos.2. 3.4 and 5, Hathiguda village i.e., the plaint schedule property and grant any other relief (s) in favour of the plaintiff and against the defendants and to award costs of the suit and the same stands posted to **09-01-2024** for your appearance in person or through duly appointed Advocate at **10-30A.M** and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/-
(S.MUJIB KUMAR)
Advocate, High Court, Telangana State, Counsel for the Plaintiff
H.No:16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyd-36

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR O.S No. 1313 Of 2022

Between:
Smt.E.Sakku Bai & others
.....Plaintiffs
AND
Lambada @ Kuthuru Anjaiah & others
.....Defendants

To,
1.M/s.Green City Estates, Office at 8-2-598/A/1/28, 1st floor, Guru Krupa, Road No.8, Banjara Hills, Hyderabad-500034 Rept.by Subba Raju, S/o.Ranga Raju, Aged about Major, Occ: Business, R/o.Mokila Village, Shankarpally Mandal, R.R. District, T.S.
2.Ganesh Rupnar, S/o. Mahadev Rupnar, Aged about 41 years, Occ: Business, Both R/o.208, Gayathri Apartments, Naveen Nagar Colony, Road No.1, Banjara Hills, Hyderabad-500034.
.....Defendant No.7 & 9

Sir/Madam,
Please take notice that the plaintiffs filed above suit for Partition, Separate possession and declaration to declare registered documents are as null and void against the defendants in respect of suit schedule properties "A suit schedule property" i.e. agricultural land bearing Sy. No.36, admeasuring Ac.1-36 gts, situated at Mokila Village, presently Shankarpally Mandal, Ranga Reddy District, Telangana State, "B suit schedule property" i.e. agricultural land bearing Sy.No.46/AA, admeasuring Ac.0-17 gts, situated at Mokila Village, presently Shankarpally Mandal, Ranga Reddy District, Telangana State and "C suit schedule property" i.e. agricultural land bearing Sy.No.127/A, admeasuring Ac.1-17 gts, situated at Mokila Village, presently Shankarpally Mandal, Ranga Reddy District, Telangana State. The above suit is posted to **04-01-2024 at 10.30 A.M.** for your summons, if you fails to appear on the said date and time, the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)
Kasoju Yadagiri
Advocate
Sri Sai Nilayam, 9-1-33/29/A, Langerhouse, Hyderabad-8.
Cell: 9848827443

IN THE COURT OF THE HON'BLE CUM XVII ADDL. METROPOLITAN-MAGISTRATE JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT AT: MAHESWARAM O.S.NO.247 of 2023

Between:
1.Smt. Vani Birru w/o late Sri.Hari prasad A/b 49 yrs, Occ:Housewife.
2.Diksha Hariprasad Birru d/o late Hariprasad,A/b24yrs,occ:Pvt.employee. Both r/o Ranga Chowk, Bhdhwar Bazar, 606, Sakharpeth,Sholapur North, pajjipeth Sholapur, Maharashtra - 413005,
Rep,by their son/brother and GPA Holder, Sri Vamshi Krishna Hari prasad Birru S/o late Hariprasad, A/b 27 years, occ: Private employee r/o Ranga Chowk, Budhwar Bazar, 606, Sakharpeth, Sholapur north, -Solapur, Maharashtra-413 005/ie., 3rd Plaintiff
3.Vamshi Krishna Hari Prasad Birru s/o late Hariprasad, A/b27yrs. Occ:Pvt.employeer/o,RangaChowk Budhwar bzr, 606, Sakharpeth, Sholapur north, Dajjipeth,Sholapur, Maharashtra-413005. **.....Plaintiffs**
And
1.The Tahsildar, Maheswarm Mandal, Maheswaram, R.R.Dist.
2.The Tahsildar,Faroognagar mandal, Farooqnagar, Mahaboobnagar Dist. TS.
3.All concerned.
.....Defendants.

To,
All concerned **..3rd Defendant**

Please take notice that the above-named Plántiffs filed the above suit for Declaration, declaring the Plain tiffs 1 to 3 as legal heirs of the deceased **Sri Hari Prasad Krishna Hari Birru alias Hari Prasad Birru son of late Sri Krishna Hari Chandrayya Birru,** who diedintestate on **12-02-2021** inrespect of the suitschedules A abd Properties ie..

SCHEDULE A PROPERTY
All that the Part of the land in Plot No.145, adneasuring 367 Sq.yds in Survey Nos.149/P, 150/P. 151/P/ and 154/2, situated at Thummaluru village,, and Gram Panchayat, Maheswaran mandal, Ranga Reddy District, bounded on the:-
North by: plot No.146
south by: 33ft wide road:
East by:33ft wide road, **West by:** Plot Nos.141 and 144

SCHEDULE B PROPERTY
All that Property bearing Open Plot Nos. 31 and 32 each plot 150.Sq. yds total adm.300.Sq.yds or 250.83 sq.meters, forming part of Survey Nos. 34, 35, 36, 37, 38, 39, 40, 41, 44,45,46,47, 48, 49, 50,51,52 and 60 situated at Golders Green, Buhiguda village and G.P. Faro oqnagar, mandal in Mahaboob nagar District, bounded on the:-
North by: Plot Nos. 43 and 44
South by:40 ft wide roads
East by: Plot No.30
West by: Plot No.33

The above suitstands posted to **10-01-2024**. If any person/s claiming to be the legal heirs of the said deceased, nor, havingany objection in granting the Declaration as prayedfor, **at 10:30 a.m.**may appear before the said court on the/date mentioned above/and submit your contentions with documentary/evidence, either in person or thruogh your Advocate. Failing which, the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
M/s.C.S.Rajesh.
PRATIBHA
E.Shravan Kumar,
V.B.Pratap
ADVOCATES
H.No.1-19-97/2, Venkatapuram Secunderabad-500015
Cello.9515351935

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శనివారం | డిసెంబర్ 23, 2023 | www.navatelangana.com

నూతన వధూవరులను ఆశీర్వదించిన సురేష్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
సుందర్ నగర్ బాలస్వామి కుమారుని వివాహానికి 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన సురేష్ రెడ్డి ఆ జంటకు పూల బొక్కెను అందజేశారు. అనంతరం అక్కడ ఉన్న అభిమానులతో ముచ్చటించారు.

ఇందిరా పార్క్ ధర్నాకు తరలిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మల్కాజిగిరి
ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద పార్లమెంట్‌లో ఇండియా కూటమి ఎంపీలను, రాజ్యసభలో ఎంపీలను సస్పెండ్ చేసినందుకుగాను నిరసనగా ధర్నా కార్యక్రమం ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీనియర్ నాయకులు ధర్నా కార్యక్రమానికి మల్కాజిగిరి ఆనంద్ బాగ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, గుండా నిరంజన్, బి కే శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శేష వాహనంపై స్వామివారి ఊరేగింపు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్
అల్వాల్ పట్టణ పరిధిలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామివారిని శేష వాహనంపై పుర వీధులలో ఊరేగింపు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రఘు, వంశీ, శ్రీనివాస్, గోపాల్ పంతులు, శివ రామకృష్ణ, సురేందర్ రెడ్డి, రాము, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

గణిత మహా మేధావి శ్రీనివాస్ రామానుజన్



ప్రధానోపాధ్యాయురాలు డి.అరుణ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సూరారం 129 డివిజన్, సూరారం విశ్వకర్మ కాలనీలోని స్ప్రింగ్ హిల్స్ మొంటెస్సోరీ స్కూల్ లో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు గణితశాస్త్ర నమూనాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. గణిత మహా మేధావి శ్రీనివాస్ రామానుజన్ అని, మానవ మనుగడకు ఆయన చేసిన సేవలు అమోఘమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అరుణ అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో నియంతృత్వ పోకడలు పనికిరావు

కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్



నవతెలంగాణ-కూకట్‌పల్లి
పార్లమెంటు సభ్యులను నిరంకుశంగా 141 మంది సస్పెండ్ చేసినందుకు నిరసనగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో, శుక్రవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆ నిరసన కార్యక్రమాలలో భాగంగా, శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ఇండియా కూటమి ఆధ్వర్యంలో, నిరసన దీక్ష కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్లమెంట్‌లోకి అగంతకుల చొరబాటును నిరోధించలేని అసమర్థ మోదీ ప్రభుత్వం, తన భద్రతా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి చేసిన ప్రయత్నమే పార్లమెంటు సభ్యుల ముకుమ్మడి సస్పెన్షన్ అని అన్నారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వ పోకడలు పనికిరావని ఇంత గొప్పలు చెప్పుకునే మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటు సభ్యులకే రక్షణ లేకుండా చేసిందన్నారు. దానిపై కనీసం ప్రభుత్వం ఒక ప్రకటన కూడా పార్లమెంటులో చేయలేదని, దేశ హోం మంత్రి కానీ, ప్రధానమంత్రి కానీ పార్లమెంటులో ఈ సంఘటనపై ప్రకటన చేయాలనే డిమాండ్‌తో విపక్ష సభ్యులు పార్లమెంటులో నిరసనలు చేపట్టారు. వారికి సమాధానం చెప్పకుండా సభ్యులను దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సస్పెండ్ చేయడం దారుణమని దానికి మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

25న ప్రేక్షకుల ముందుకు స్రవంతి డైలీ సీరియల్



నవతెలంగాణ-సిటీబ్యూరో
తెలుగు ప్రేక్షకుల హృదయాలపై చెరగని జెమిని టీవీలో అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్మించిన మెగా డైలీ సీరియల్ స్రవంతిని ఈ నెల 25వ తేదీన రాత్రి 9 గంటలకు ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. గతంలో చి.ల.సౌ స్రవంతి సీరియల్ జెమిని టీవీలో అత్యంత ప్రేక్షకాదరణ పొందిన సీరియల్‌గా నిలిచింది. పగ, ప్రతీకారాలతో రగిలిపోతున్న రిషి అమెరికా నుంచి ఇండియా వచ్చి స్రవంతికి తన ప్రేమతో దగ్గరై పెళ్లి చేసుకుని స్రవంతిని తన బందీగా తీసుకువెళ్తాడు. ఇలా బందీ అయిన బంధం ఎలా కొనసాగుతుందని కథాంశంతో నిర్మితమైన స్రవంతి సీరియల్‌లో భరణి, మీనా, నంద కిషోర్, నిఖిల్, మౌనిక, తరితర నటీనటులు నటించారు. ఈ నెల 25న జెమిని టీవీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ స్రవంతి సీరియల్ ప్రేక్షకుల ఆధారాభిమానాలను చురాగొంటుందని జెమిని టీవీ యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

సరస్వతి శిశుమందిర్‌లో రామానుజన్ జయంతి వేడుకలు

ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



నవతెలంగాణ-కూకట్‌పల్లి
శ్రీ సరస్వతి శిశు మందిర్ ఫేస్ ఒన్, ఆల్విన్ కాలనీ కూకట్‌పల్లిలో జరిగిన శ్రీనివాస రామానుజన్ అయ్యర్ (ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త) జయంతి వేడుకలలో కూకట్‌పల్లి నియోజక వర్గ బీజేపీ జనసేన ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు అన్నారు. గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశాడు. రామానుజన్ కనుగొన్న సూత్రాలు అపూర్వమైనవని విద్యార్థులకు గుర్తు చేశారు. చిన్నప్పటి నుండి విద్యార్థులు అందరు ఎక్కువగా పుస్తక పఠనం చేసి, గణిత శాస్త్రంలో ప్రావీణ్యం సంపాదించలని విద్యార్థులకు సూచించారు. తదుపరి స్కూల్ ప్రధానోపాధ్య రాలు సరస్వతి, స్కూల్ సెక్రెటరీ సత్యనారాయ ణ ప్రేమ కుమార్‌ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమములో సత్యరాజు, స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు, అనంతరం విద్యార్థులు జరిపిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నిరంకుశ మోడీ పాలనకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పి నాగిరెడ్డి, కొండలరెడ్డి , రవీందర్ గౌడ్, కమల్రాజ్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



సీనియర్ సిటిజన్‌ల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని స్వాగత్ గ్రాండ్ హొటల్లో శుక్రవారం తెలంగాణ సీనియర్ సిటిజన్ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు రామచంద్రయ్య మాట్లాడుతూ సీనియర్ సిటీజన్ల సమస్యల గురించి చర్చించారు. సీనియర్ సిటిజన్స్ కోసం భవనం ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేసుకునేలా అందరము కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. అందరి సహకారం అందించాలని తెలిపారు. TS RTC బస్సులో సీనియర్ సిటిజన్స్ కోసం సీట్లు కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేట్ అధ్యక్షుడు భూమన్నా, జనరల్ సేకరెట్రి మల్లా రెడ్డి, ట్రెజిరర్ దయానంద్, ఆర్గ నైజింగ్ సేకరెట్రి సాగరం గీతా తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులను మానవత్వంతో చేరదీయాలి



సంఘ సేవకురాలు అనంతుల రజిత కరుణాకర్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సమాజంలో దివ్యాంగులను మానవత్వంతో చేరదీసి దాతలు, స్వచ్ఛంద సంస్థలు చేయూత నందించాలని ప్రముఖ సంఘ సేవకురాలు యాంకర్ పరిశ్రమ డైరెక్టర్ అనంతుల రజిత కరుణాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి రంగారెడ్డి నగర్ ప్రాంతంలో గల శాంతి వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు భ్రమరాంబిక ఆధ్వర్యంలో కీసరగుట్ట ప్రాంతానికి చెందిన దివ్యాంగుడు ఎం. యాదగిరికి "బ్యాటరీ ట్రై సైకిల్" ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులని అధైర్య పడకుండా మనోధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ఉండాలన్నారు. తన భర్త పారిశ్రామికవేత్త, పంచశీల కాలనీ ఇండస్ట్రియల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, కీర్తిశేషులు అనంతుల కరుణాకర్ రెడ్డి పేరున సామాజిక సేవలు భవిష్యత్తులో విస్తృతం చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి వికలాంగుల సంఘం ఉపాధ్యక్షులు సమీర్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులందరూ రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



కార్పొరేటర్ మహేందర్ కొడిచెర్ల

నవతెలంగాణ-కూకట్‌పల్లి

నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా మూసాపేట్ బాయ్స్ హై స్కూల్‌లో మ్యాథ్స్ డే కార్యక్రమంలో మూసాపేట్ కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్ హాజరయ్యారు. భారతదేశంలో ఎందరో శాస్త్రవేత్తలు పుట్టారని వారిలో రామానుజం గణిత శాస్త్రానికి చేసిన కృషికి వారు కనిపెట్టిన అనేక ఫార్ములాస్‌కి వారి పుట్టినరోజుని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు అందరూ కూడా వారిని ఆదర్శంగా తీసుకొని చదువుల్లో రాణించాలని అన్నారు. అంతరం గణిత ఉపాధ్యాయులని సత్కరించిన కార్పొరేటర్, ఈ కార్యక్రమంలో ఆరిఫ్ ఖాన్, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆనందయ్య మాణిక్, సాయి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో సత్యవాణి విద్యా నికేతన్, టీవీఆర్ మోడల్ హై స్కూల్ లలో "జాతీయ గణిత దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర నిపుణులు శ్రీ "రామానుజన్ పుట్టినరోజు" పురస్కరించుకొని రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీవీఆర్ మోడల్ స్కూల్ 5,6,7,8,9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు రామానుజన్ కనిపెట్టిన గణిత సూత్రాలను సంఖ్య 1729,మ్యాజిక్ "స్క్వేర్ "గురించి గణితం యొక్క ప్రాముఖ్యతను తెలిపే నమూనాలను తయారు చేసి వివరించారు. సత్యవాణి విద్యానికేతన్ 7,8 విద్యార్థిని విద్యార్థులు 3వ టేబుల్, గణితాన్ని ఎలా చదవాలి అనే విషయంపై నృత్యం చేస్తూ వివరించారు. విద్యార్థులకు గణిత విషయ అంశాలపై వ్యాసరచన, డ్రాయింగ్, పజిల్స్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అన్ని రంగాలలోను విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించి బాధ్యతయుకతమైన పౌరులుగా తీర్చిదిద్దే నైతిక బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణారెడ్డి అన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలకు నైతిక విలువలతో పాటు గొప్ప వారి జీవిత చరిత్రలు, కథలు చెప్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ జిల్లా ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబురాలు

అనాథ పిల్లలకు నిత్యావసర సరుకులు, దుస్తుల

పంపిణీ: డాక్టర్ ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో శుక్రవారం ప్రీ క్రిస్మస్ సంబురాలు నాంపల్లిలోని గృహకల్ప కార్యాలయంలో కార్యవర్గ సభ్యులు, జిల్లా ఉద్యోగుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాన్ బాస్కో అనాథ శరణాలయ పిల్లలకు ఏడాదికి సరిపడ ఆహార ధాన్యాలతో పాటు 30 మంది అనాథ పిల్లలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుమారి బి.రేచల్, సీమా ముజీబ్, కేంద్ర సంఘం సహ అధ్యక్షులు కస్తూరి వెంకట్, సభ్యులు పర్వతాలు, సిటీ యూనిట్ అధ్యక్షులు శ్రీకాంత్, నాల్గవ తరగతి అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్, కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్, జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, కోశాధికారి బాలరాజ్, సహాధ్యక్షులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, సభ్యులు సుజాత, గీత, శ్రీధర్ నాయుడు, మహమ్మద్ వహీద్, మాజీ కార్యదర్శి జి.ప్రభాకర్, జానకి, వివిధ యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శి, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, తెలంగాణ ఉద్యోగులకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో ఉద్యోగులు నూతన ప్రభుత్వానికి అన్ని సంక్షేమ కార్యక్రమంలో తమ వంతు సహాయం చేసి బంగారు తెలంగాణ నిర్మాణంలో చురుకైన పాత్ర వహించాలని ఆయన కోరారు.

బీవీఆర్ఐటీలో 2023 అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ప్రారంభం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి లో గల బీవీఆర్ఐటీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ కాన్ఫరెన్స్ 2023 ను రెండు రోజులపాటు జరిగే కాన్ఫరెన్సు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మలేషియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు అస్రల్ బిహారి జామెక్స్, డాక్టర్ శివరామన్ ఈశ్వరన్‌లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ప్రస్తుత పరిశోధన అధునాతన టెక్నాలజీల అలవరుచుకోవాలన్నారు. అలాగే కొత్త ఆవిష్కరణల దిశగా అడుగులు వేయడం వంటి మెలకువలను వివరించారు. విద్యార్థులు అందరూ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఇతర అధునాతన సాంకేతిక పరిశోధనలకు సంబంధించి సరికొత్త రంగంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి ప్రదర్శన ఎంతో దోహద పడతాయని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె .వి. సునీత, డైరెక్టర్ డాక్టర్ రవీంద్రబాబు బాబు, సమన్వయకర్తలు కాన్ఫరెన్స్ సమన్వయకర్తలు డాక్టర్ అరుణ రావు, డాక్టర్ సాయికుమార్, ఉపాధ్యాయ సిబ్బంది ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

వండర్లా హైదరాబాద్ మెర్రీ క్రిస్మస్ మహోత్సవం

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ చైన్ వండర్లా హాలిడేస్ లిమిటెడ్, సెలవుల సీజన్ ను స్వాగతించడానికి సిద్ధమయింది. డిసెంబర్ 23, 2023 నుండి జనవరి 1, 2024 వరకు క్రిస్మస్ పండుగ వేడుకలను నిర్వహించడానికి వండర్లా హైదరాబాద్ సిద్ధమైంది. క్రిస్మస్ బ్యాండ్ మంత్ర ముగ్ధులను చేసే స్వరాలు వింటూ, లైవ్ షోలు, సరదా ఆటలు, ఫుడ్ ఫెస్ట్, ఉత్కంఠభరితమైన 48 రైడ్లతో పాటు మరెన్నో కార్యక్రమాలను ఆస్వాదించచ్చు. శాంటా స్ట్రీట్ ని, ప్రత్యక్ష శాంటా కార్నివాల్ డ్యాన్స్ విచిత్ర ప్రపంచంలోకి అడుగు పెట్టవచ్చు. ఇక్కడ పిల్లలు, పెద్దలు శాంతాక్లాజ్ను కలుసుకుని, పలకరించవచ్చు, 55 అడుగుల ఎత్తైన క్రిస్మస్ చెట్టు కింద క్రిస్మస్ శుభాకాంక్షలను పంచుకోవచ్చు, సీజన్ లోని అద్భుతాలను బంధించవచ్చు. సాయంత్రపు ప్రవేశం 4 నుండి 8:30 గంటల వరకు అందుబాటులో ఉంటుంది.

పోగోలో ఎపిక్ షో 'అగ్ ఔర్ పానీకి టక్కర్'

నవతెలంగాణ - హైదరాబాద్

కొత్త ఏడాదికి సరికొత్తగా స్వాగతం చెప్పేందుకు మీరంతా సిద్ధంగా ఉన్నారా. అయితే ఇది మీకోసమే. ఇన్నాళ్లు ఎంతగానో అలరించిన పాత్రలు ఇప్పుడు మిమ్మల్ని ఎక్సైట్ మెంట్‌కు గురిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. భారతదేశంలో చిన్నారుల ఎంటర్ టైన్ మెంట్ కు కేరాఫ్ అయినటువంటి పోగో ఛానెల్ లో ఐకానిక్ పాత్రలైన లిటిల్ సింగమ్ మరియు చోటా భీమ్ ఇప్పుడు కలిసి మిమ్మల్ని అలరించేందుకు సిద్ధమయ్యాయి. వీరిద్దరి కలయికలో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న 'అగ్ ఔర్ పానీ కి టక్కర్' డిసెంబర్ 31, ఆదివారం నుంచి ప్రసారమయ్యేందుకు సిద్ధంగా ఉంది. హిందీ, తమిళ్, తెలుగు, కన్నడ, మలయాళం, మరాఠీ భాషల్లో మధ్యాహ్నం 1 గంటలకు ప్రసారం అవుతుంది. ఈ బ్లాక్‌బస్టర్ ఈవెంట్ ప్రేక్షకులను వారి సీట్ల అంచున ఉంచే అద్భుతమైన సాహసానికి హామీ ఇస్తుంది.

దుబాయ్‌లో నూతన సంవత్సర వేడుకలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ - హైదరాబాద్



అద్భుతమైన నూతన సంవత్సర వేడుకల కోసం ప్రపంచం, ఇప్పుడు దుబాయ్ వైపు చూస్తోంది. 2024కి ఉత్సాహపూరిత ప్రారంభాన్ని అందించడానికి, నగరవ్యాప్త, కుటుంబ-స్నేహపూర్వక ఉత్సవాల కోసం చూస్తే.. ఎప్పటికీ జనాదరణ పొందిన దుబాయ్ షాపింగ్ ఫెస్టివల్ పూర్తి స్వింగ్‌లో ఉంది- 14 జనవరి 2024 వరకు ఇది జరుగనుంది. డీఎస్ఎఫ్ నూతన సంవత్సర పండుగ బాణాసంచా.. దుబాయ్ యొక్క నూతన సంవత్సర వేడుకలు దాని ప్రసిద్ధ నగరవ్యాప్త బాణాసంచా ప్రదర్శనలు లేకుండా పూర్తి కావు. ది పామ్ జుమేరా, బుర్జ్ ఖలీఫా మరియు బుర్జ్ అల్ అరబ్‌లలో జరిగే ఐకానిక్ డిస్‌ప్లే ఆకట్టుకుంటుంది. ఎమారత్ పెట్రోలియం ప్రదర్శించే డీఎస్ఎఫ్ డ్రోన్‌ల ప్రదర్శనలు రాత్రిపూట ఆకాశాన్ని కాంతివంతం చేస్తాయి. వీటికి పూర్తి ఉచితంగా హాజరుకావచ్చు. దుబాయ్ ఒపెరాలో ఎన్‌వైఈ దుబాయ్ ఒపేరాలోని ఐకానిక్ డౌన్‌టౌన్ దుబాయ్ వేదిక వద్ద అమెరికన్ సింగర్ ఫెంటాస్టిక్ నెగ్రిటో, దుబాయ్ ఒపెరా బిగ్ బ్యాండ్, డీజే స్లిమ్‌ల ఉల్లాసమైన సెట్‌లతో 2023కి నిష్కళంకమైన శైలిలో వీడ్కోలు పలకనున్నారు. ఇవి కాక ఎన్‌వైఈ బీచ్ ఫెస్టివల్, రిక్సోస్ ది పామ్‌లో జాన్ న్యూమాన్ ప్రదర్శన ఆకర్షణ కానుంది. అంతేనా, బుర్జ్ అల్ అరబ్‌లో జిప్సీ కింగ్స్‌తో పార్టీ, మిచెలిన్ ప్రశంసలు పొందిన చెఫ్‌లచే ఐదు-కోర్సుల భోజనంతో పాటు అందించబడుతుంది.

అలరించిన సింక్రోనీ ఇండియా వార్షిక టౌన్ హాల్

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ సింక్రోనీ తన వార్షిక థాంక్స్ గివింగ్ టౌన్ హాల్ తో ఒక ముఖ్యమైన సందర్భాన్ని గుర్తించింది. హైదరాబాద్ లోని గండిపేట్ లోని ఆహ్వానం రిసార్ట్లో జరిగిన ఈ కార్యక్రమంలో 2800 మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సాయంత్రం వేడుక, స్నేహం, గుర్తింపు కోసం ప్రయత్నాల సమ్మేళనంగా సంతోషంగా గడిపారు. పోర్ట్ఫోలియో ఎంగేజ్మెంట్ కార్యకలాపాలు, గేమ్లు, స్ఫూర్తిదాయకమైన గ్లోబల్ లీడర్షిప్ సందేశాలతో కార్యక్రమం ప్రారంభమైంది, సంతోషం, ఐక్యత వాతావరణాన్ని సృష్టించింది. సింక్రోనీ అంతర్గత రాక్ బ్యాండ్, రాజ్మాటాజ్ ప్రదర్శనలు, ఎంఏఆర్ఎస్ (సంగీతం, కళ, వినోదం, క్రీడలు) క్లబ్ ఆకర్షణీయమైన నృత్య ప్రదర్శనలు సాయంత్రానికి సంగీత మాయాజాలాన్ని జోడించాయి. ప్రఖ్యాత గాయని షల్మాలి ఖోల్గాడే తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్తో వాతావరణాన్ని మరింత విద్యుద్దీకరించి, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. థాంక్స్ గివింగ్ టౌన్ హాల్ అనేది మా ఉద్యోగుల అంకితభావం, నిబద్ధతకు ప్రశంసలను తెలియ జేయడానికి తాము నిర్వహించే ఒక సంప్రదాయమని సింక్రోనీలో ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ వాటికా కౌరా అన్నారు.

ఒప్పో నుంచి కొత్త ఎ59 5జి

న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ ఒప్పో తన ఎ సీరిస్‌లో కొత్తగా ఎ59 5జిని విడుదల చేసింది. 4జిబి, 128జిబి వేరియంట్ ధరను రూ.14,999గా నిర్ణయించింది. 5,000 ఎంఎహెచ్ బ్యాటరీ, డ్యూయల్ కెమెరాతో దీన్ని ఆవిష్కరించింది. వెనకవైపు 13 ఎంపి ప్రధాన కెమెరా, 2 ఎంపి కెమెరా, సెల్ఫీ కోసం 8 ఎంపి కెమెరాను అమర్చింది. డిసెంబరు 25 నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో లభ్యమవుతుందని తెలిపింది. ఎంపిక చేసిన బ్యాంక్ కార్డులపై రూ.1,500 వరకు తగ్గింపును అందిస్తున్నట్లు పేర్కొంది.

పోకో నుంచి ఎం6 5జి ఫోన్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ పోకో శుక్రవారం మార్కెట్లోకి ఎం6 5జి ఫోన్‌ను విడుదల చేసింది. మూడు స్టోరేజీ వేరియంట్లలో లభించే ఈ ఫోన్ బేసిక్ మోడల్ 4జిబి ర్యామ్, 128 జిబి ఇంటర్నల్ స్టోరేజీ ధరను రూ.10,499గా ప్రకటించింది. రెండు రంగుల్లో దీన్ని విడుదల చేసింది. వెనుకవైపు 50 మెగా పిక్సెల్ ఎఐ కెమెరా, సెల్ఫీ కోసం 5ఎంపి కెమెరాను అమర్చింది. ఈ నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో లభ్యమవుతుందని తెలిపింది.

ఫార్ములా ఈ సీజన్ 10 ప్రారంభం

నవతెలంగాణ - హైదరాబాద్

ఫార్ములా ఈ ఈరోజు తన సీజన్ 10 ప్రచారాన్ని ఆవిష్కరించింది. జనవరిలో మెక్సికో సిటీలో ప్రారంభమయ్యే తన అతిపెద్ద సీజన్లో మోటార్ స్పోర్ట్ అత్యంత పోటీతత్వ ప్రపంచ ఛాంపియన్షిప్ రిటర్న్ ఇట్స్ ఆన్ అని ధైర్యంగా ప్రకటించింది. డై-హార్డ్ ఫార్ములా ఈ ఫ్యాన్ యాజమాన్యంలోని టోక్యో పురాతన వస్తువుల దుకాణంలో సెట్ చేయబడిన చిత్రంతో ప్రపంచ ప్రచారం ప్రారంభమవుతుంది. ఈసందర్భంగా ఫార్ములా ఇ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జెఫ్ డాడ్స్ మాట్లాడుతూ... ఈ నాల్గవ ఉమ్మడి సృజనాత్మక ప్రయత్నం కోసం ఫార్ములా ఈ అన్నామన్ క్రియేటివ్ స్టూడియోతో భాగస్వామ్యం కలిగి ఉందన్నారు. షార్ట్ ఫిల్మ్ క్యాంపెయిన్ రోల్ అవుట్ను ప్రారంభించిందన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకానిక్ సిటీ సెంటర్లలో అభిమానులు, కొత్తవారి కోసం రూపొందించబడిన యాక్టివేషన్లను చూస్తుందన్నారు. 2024 జనవరి 13న హాంకూక్ మెక్సికో సిటీ ఇ-ప్రిక్స్ ప్రారంభమయ్యే ఛాంపియన్షిప్ పదవ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుందన్నారు.

27వరకు సమీరా ఆగ్రో ఇష్యూ

హైదరాబాద్ : సమీరా ఆగ్రో అండ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. తమ సంస్థ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) డిసెంబర్ 21న తెరువబడిందని.. 27తో ముగియనుందని పేర్కొంది. రూ.10 ముఖ విలువ కలిగిన షేర్‌ను రూ.180తో అందిస్తున్నట్లు పేర్కొంది. ఒక్క లాట్ పరిమాణం 800 షేర్లుగా నిర్ణయించింది.

మహిళలపై పెరుగుతున్న నేరాలు

చిన్నారులపై కూడా...

- ఎన్‌సీఆర్‌బీ నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ : దేశంలో మహిళలు, చిన్నారులపై నేరాలు పెరుగుతూనే ఉన్నాయి. జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) విడుదల చేసిన తాజా నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. 2021తో పోలిస్తే గత సంవత్సరం ఈ తరహా నేరాల సంఖ్య 2.13% పెరిగింది. 2017లో మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి 3,15,215 కేసులు నమోదయ్యాయి. ఇప్పుడా సంఖ్య 3,65,300కి చేరింది.

గత ఆరు సంవత్సరాల కాలంలో మహిళలపై జరిగిన నేరాల సంఖ్యలో 15.88% పెరుగుదల కన్పించింది. 2017తో పోలిస్తే 2018లో నేరాల సంఖ్య 2.57% ఎక్కువ. కోవిడ్, లాక్‌డౌన్ సమయంలో మాత్రం ఈ తరహా నేరాలు తగ్గాయి. 2019తో పోలిస్తే 2020లో నేరాల సంఖ్య 10.22% తగ్గింది.



అయితే 2021లో నేరాలు రికార్డు స్థాయిలో 14.87% పెరగడం గమనార్హం. మహిళలపై జరుగుతున్న నేరాలకు సంబంధించిన కేసుల్లో ఎక్కువగా భర్త, అతని బంధువులే నిందితులుగా ఉంటున్నారు. మహిళల కిడ్నాప్‌లు కూడా గణనీయంగానే జరుగుతున్నాయి. గత సంవత్సరం జరిగిన నేరాల్లో 89% నేరాలకు భర్త, అతని బంధువుల దాష్టీకాలు, అపహరణలే కారణం.

మహిళలపై నేరాలు అత్యధికంగా జరిగిన రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉంది. 2017 నుండి 2022 వరకూ వరుసగా ఆరు సంవత్సరాల పాటు ఈ రాష్ట్రానికే అగ్రస్థానం. 2019 నుండి 2022 వరకూ రాజస్థాన్ రెండో స్థానంలో ఉంది. 2017లో ఆ రాష్ట్రం ఐదో స్థానంలోనూ, 2018లో నాలుగో స్థానంలోనూ నిలిచింది. మహిళలపై నేరాల రేటుకు సంబంధించి మాత్రం గత సంవత్సరం ఢిల్లీ, రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలు మొదటి మూడు స్థానాలలో ఉన్నాయి.

పెరిగిన పోక్సో నేరాలు


2017 తర్వాత చిన్నారులపై జరిగిన లైంగిక నేరాల సంఖ్య 94.47% పెరిగిందని ఎన్‌సీఆర్‌బీ నివేదిక తెలిపింది. ఈ తరహా నేరాలలో కూడా ఉత్తర ప్రదేశ్ దే మొదటి స్థానం. గత సంవత్సరం దేశంలో నమోదైన మొత్తం 63,414 కేసుల్లోనూ ఒక్క యూపీలోనే 8,136 కేసులు నమోదయ్యాయి. 2017లో పోక్సో చట్టం కింద 32, 608 కేసులు నమోదయ్యాయి. ఈ సంఖ్య 2022 నాటికి 94% పెరిగింది. పోక్సో కింద నేరాలకు పాల్పడిన వారిలో 96.8% మంది బాధితుల తో అంతకు ముందే పరిచయం ఉన్న దని నివేదిక పేర్కొంది.

బీజేపీ పాలిత రాష్ట్రాలలో అధిక ఉపా కేసులు

2017 నుండి చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద దేశంలో నమోదైన కేసులలో 60% జమ్మూకాశ్మీర్, అసోం, మణిపూర్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలలోనివే. 2017లో ఉపా కింద 901 కేసులు నమోదు కాగా వాటిలో 86% కేసులు ఈ రాష్ట్రాలలోనే నమోదయ్యాయి. 2019లో అత్యధికంగా 1,226 ఉపా కేసులు నమోదయ్యాయి. పైన తెలిపిన రాష్ట్రాలతో పాటు హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలలోనూ చెప్పుకోదగిన సంఖ్యలోనే కేసులు వచ్చాయి. 2019లో పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు జరిగిన విషయం తెలిసిందే. అప్పుడు ఆందోళనకారులపై ఉపా కింద కేసులు పెట్టారు. 2019లో బీహార్, తమిళనాడు, కేరళ, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో కూడా ఉపా కేసులు ఎక్కువగానే వచ్చాయి. తమిళనాడులో అత్యధికంగా 270 కేసులు నమోదయ్యాయి. అంతకు ముందు ఆరు సంవత్సరాల కాలంలో ఈ చట్టం కింద ఆ రాష్ట్రంలో ఎన్నడూ ఐదు కేసులకు మించి నమోదు కాలేదు. ఉపా కేసులు నమోదైన రాష్ట్రాలన్నీ బీజేపీ ఏలుబడిలోనో లేదా ఆ పార్టీ సంకీర్ణ భాగస్వామిగా ఉన్న ప్రభుత్వాల పాలనలోనో ఉన్నవే. జార్ఖండ్‌లో మాత్రం తీవ్రవాద కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ఉపా కేసులు నమోద య్యాయి. 2017 మార్చిలో ఉత్తర ప్రదేశ్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపా కేసులు పెరగడం ఆశ్చర్యం కలిగించే విషయమేమీ కాదు. అంతకు ముందు 2017లో ఉపా కింద అక్కడ కేవలం పది కేసులు మాత్రమే నమోదయ్యాయి.

బీడీకార్మికులందరికీ ఒకే వేతనమివ్వాలి

కనీస పింఛన్ రూ.10 వేలివ్వాలి : సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశవ్యాప్తంగా బీడీ కార్మికులందరికీ ఒకే రకమైన వేతనం చెల్లించాలనీ, కనీస పింఛన్ రూ.10 వేలు ఇవ్వాలని సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కొనసాగుతున్న ఆలిండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) జాతీయ సమావేశాల్లో ఆమె మాట్లాడారు. లేబర్ కోడ్‌లతో కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.

బీడీ కార్మికుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందనీ, బీడీ కార్మికుల ఉపాధిని కొల్లగొట్టే విధంగా ముందుకెళ్తున్నదని అన్నారు. దేశంలో 60 లక్షల మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న బీడీ పరిశ్రమను సంక్షోభంలోకి నెడుతున్న తీరును వివరించారు. ఈ రంగంలో 92 శాతం మంది మహిళా కార్మికులే ఉన్నారనీ, వారి నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకొని బీడీ కంపెనీల యాజమాన్యాలు శ్రమదోపిడీకి పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వంత పాడుతున్నాయని చెప్పారు. కార్మికులకు న్యాయం చేయాల్సిన లేబర్ అధికారులు కూడా యజమానులతో కుమ్మక్కవుతున్నారని విమర్శించారు. జీఎస్టీ పేరుతో బీడీ కార్మికుల సంక్షేమానికి సెస్సు రద్దు చేసి వారి సంక్షేమాన్ని గాలికి వదిలివేశారని వాపోయారు. బీడీ కార్మికుల పోరాటాలకు సీఐటీయూ మద్దతుగా ఉంటుందని చెప్పారు. ఆలిండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ జాతీయ అధ్యక్షులు సహదేవన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఏకే.పద్మనాభన్, బీడీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి దేబశిశ్రాయ్, తెలంగాణ బీడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. గోపాలస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. రమ, రాష్ట్ర నాయకులు సూర్యహాస్, ఎం.ఎ. చౌదరి, పద్మ, బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేజ్రీవాల్‌కు మూడోసారి

- మద్యం కుంభకోణం కేసులో ఆప్ అధినేతకు ఈడీ సమన్లు
- జనవరి 3న విచారణకు రమ్మని పిలుపు

న్యూఢిల్లీ : మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ప్రభుత్వానికి కష్టాలు తప్పడం లేదు. ఇప్పుడు ఈ వ్యవహారం సీఎం కేజ్రీవాల్‌కు చేరింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆప్ అధినేతకు ఒకదాని తర్వాత ఒకటి సమన్లు పంపుతోంది. కేజ్రీవాల్ ఒక్కసారి కూడా ఈడీ ముందు హాజరు కాలేదు. తాజాగా ఈడీ సీఎం కేజ్రీవాల్‌కు మూడోసారి సమన్లు జారీ చేసి జనవరి 3న హాజరు కావాలని కోరింది.



పంజాబ్‌లోని హొషియార్‌పూర్‌లో సీఎం కేజ్రీవాల్

పంజాబ్‌లోని హొషియార్‌పూర్‌లో సీఎం కేజ్రీవాల్ మకాం వేశారు. పదిరోజుల పాటు ఇక్కడే ఉండి ధ్యానం చేయనున్నారు. తిరిగి 30 న ఢిల్లీకి రానున్నారని ఆప్ వర్గాలు తెలిపాయి. డిసెంబరు 18,21న హాజరు కావాలని రెండుసార్లు కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు జారీ చేసినా..ఆయన గైర్హాజరైన విషయం విదితమే.

బిలియన్ల విలువగల సరుకు రవాణా ఎర్ర సముద్రంలోకి రాకుండా దారి మళ్లింపు

యెమెన్‌లోని హౌతీ మిలిటెంట్ల దాడులను ఎదుర్కొంటున్న ఎర్ర సముద్రం, సుయెజ్ కాలువ గుండా సాగే సరుకు రవాణా మార్గం నుంచి మరో మార్గానికి మారింది. ఇలా మారిన సరుకుల విలువ 35 బిలియన్ డాలర్లు ఉంటుంది. ఓ నివేదిక ప్రకారం 57 కంటైనర్ నౌకలు ఆఫ్రికా దక్షిణాగ్రాన్ని చుట్టి పయనిస్తున్నాయి. మున్ముందు ఈ నౌకల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ సీ లాజిస్టిక్స్ గ్లోబల్ హెడ్‌గా వున్న పావోలో మాంట్రోన్ సిఎన్ బిసికి చెప్పాడు. ఇలా ఆఫ్రికా దక్షిణాగ్రాన్ని చుట్టి పయనించే నౌకలలో 7లక్షల కంటైనర్లు ఉన్నాయి. వీటి విలువ 35బిల్లియన్ డాలర్లు ఉంటుందని భావిస్తున్నారు. గత సోమవారం రెండుకుపైగా నౌకలపై దాడి జరిగిందనే రిపోర్టుల నడుమ నౌకలను ఎర్ర సముద్రం, సూయజ్ కాలువల గుండా రాకుండా దారి మళ్లించారు. గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మానవ హననానికి వ్యతిరేకంగా తాము ఇజ్రాయిల్ వెళ్ళే నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నట్టు హౌతీ నాయకులు చెబుతున్నారు. ఎర్ర సముద్రం గుండా తన చమురు రవాణాను నిలిపివేస్తున్నట్టు బ్రిటిష్ చమురు కంపెనీ బిపి ప్రకటించింది. అనేక ప్రధాన సరుకు రవాణా కంపెనీలు ఎర్ర సముద్రం గుండా సరుకు రవాణాను నిలిపివేశాయి. బాబ్ ఎల్ మండేవ్ జలసంధి ఎర్ర సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ యేడెన్‌తో కలుపుతుంది. ఆ తరువాత ఒకవైపు హిందూ మహాసముద్రం, మరోవైపు మధ్యదరా సముద్రాలను సుయెజ్ కాలువ కలుపుతుంది. ఈ సముద్ర మార్గం ఆసియా, ఐరోపా ఖండాలను కలుపుతుంది. ఈ మార్గం గుండా 12శాతం ప్రపంచ వాణిజ్యం, 30 శాతం కంటైనర్ల రవాణా జరుగుతుంది.



జర్మన్లు 'దొంగలు' : లవ్రోవ్



ఉక్రెయిన్‌కు నిధులను సమకూర్చటానికి ప్రపంచ వ్యాప్తంగావున్న రష్యా ఆస్తులను కొల్లగొట్టేందుకోసం చట్టాలలోవుండే లొసుగులను అన్వేషించాలని అమెరికా పశ్చిమ దేశాలకు సూచిస్తోందని రష్యా విదేశాంగ శాఖా మంత్రి సెర్గీ లవ్రోవ్ గురువారమొక పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించారు. యూరోపియన్ యూనియన్ ఆంక్షలను ఉల్లంఘించారనే పేరుతో ఫ్రాంక్ఫర్ట్ లోని రష్యన్ బ్యాంక్ అకౌంట్‌లో గల 800మిలియన్ డాలర్ల సంపదను కైవసం చేసుకోవాలనే ప్రణాళికను జర్మన్ అధికారులు తెలిపారు. జర్మన్ అధికారులకు దొంగతనం చేసే జబ్బు ముదిరిందని లవ్రోవ్ అన్నార. "వాళ్ళకు దొంగ బుద్ధి ఉందని మాకు చాలాకాలం క్రితమే తెలిసింది. ఒప్పందాలను అమలు చేయకుండా ఇతరులను మోసం చేసే ప్రయత్నం చేయటం అందులో ఒకటి. ఇప్పుడు వీళ్ళు ప్రత్యక్షంగా దొంగలుగా మారారు". అని లవ్రోవ్ ట్యునీషియా పర్యటన తరువాత ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో చెప్పారు. ముందుగా ఘనీభవింపజేసిన రష్యా ఆస్తులపై వచ్చిన వడ్డీని ఉక్రెయిన్‌కు మరలించటంతో ప్రారంభించి రష్యా ఆస్తులను కైవసం చేసుకోవటానికి చట్టంలో లొసుగులు ఏమైనా దొరుకుతాయేమోనని పశ్చిమ దేశాల అధికారులు అన్వేషిస్తున్నారు. "ఐరోపావాసులకు తమ చట్టాలపై కొంచెం గౌరవం మిగిలివుంది. అందుకే వాళ్ళు నిర్ణయాలను తీసుకోవటానికి ఆలస్యం చేస్తున్నారు. అయితే మాకున్న సమాచారం ఏమంటే ఎలాగైనా అవసరమైతే చట్టాలను మార్చైనా రష్యా ఆస్తులను కైవసం చేసుకోవాలని అమెరికా సలహా ఇస్తోంది" అని లవ్రోవ్ వివరించారు. గత సంవత్సరం జి-7 దేశాలలో, యూరోపియన్ యూనియన్‌లో, ఆస్ట్రేలియాలో గల 285 బిలియన్ల రష్యన్ కేంద్ర బ్యాంకు ఆస్తులను ఘనీభవింపజేశారు. ఐరోపాలో 230 బిలియన్ డాలర్ల రష్యన్ రిజర్వ్ నిధులున్నాయని అంచనా. వీటిలో 191 బిలియన్ బెల్జియంలో, 19 బిలియన్ ఫ్రాన్స్‌లో, 7.8 బిలియన్ స్విట్జర్లాండ్‌లోనూ ఉన్నాయి. జర్మనీ ఫైనాన్స్ సంస్థలలోగల 5.3 బిలియన్ యూరోల రష్యా నిధులను జర్మనీ బ్లాక్ చేసింది. ఇప్పుడు జెపి మోర్గాన్ లోగల రష్యన్ నిధులను లక్ష్యంగా చేసుకుని పావులు కదుపుతోంది. తాము ఘనీభవింపజేసేన తమ నిధులపై వచ్చే లాభాలను తరలించాలని ప్రయత్నిస్తే తమ వైపు నుంచి ప్రతి స్పందన తీవ్ర స్థాయిలో ఉంటుందని రష్యా ఆర్థిక మంత్రి అంటోన్ సైల్యుయానోవ్ హెచ్చరించారు. తమకు మిత్రులుకాని దేశాలకు కూడా తమ బ్యాంకు అకౌంట్లలో భారీగానే నిధులు ఉన్నాయన్న విషయాన్ని ఈ దేశాలు గుర్తుంచుకోవాలని సైల్యుయానోవ్ అన్నారు.



ఎంపీల సస్పెన్షన్‌పై నిరసన


- వామపక్షాలు, కాంగ్రెస్, ఇతర పార్టీల ర్యాలీలు
- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం

నవతెలంగాణ- విలేకరులు

ప్రధాని మోడీ నియంతలా వ్యవహరిస్తున్నారని పార్లమెంట్ లోపల, బయట ప్రశ్నించిన వారి గొంతు నొక్కేప్రయత్నం చేస్తున్నారని వామపక్షం, కాంగ్రెస్, ఇతర రాజకీయ పార్టీల నాయకులు విమర్శించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 146 మంది విపక్ష ఎంపీలను పార్లమెంట్ నుంచి సస్పెండ్ చేసి ప్రజావ్యతిరేక చట్టాలను ఆమోదింపజేసుకున్నారని ఆరోపించారు. పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ర్యాలీలు తీసి దిష్టిబొమ్మలు దహనం చేశారు. ఖమ్మం అంబేద్కర్ సెంటర్లో నిరసన తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అటూ సీపీఐ ఆధ్వర్యంలోనూ పార్టీ కార్యాలయం ఎదుట కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలోనూ ఎన్టీఆర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దేందుకు దుష్ట విధానాలు ముందుకు తీసుకొస్తుందని వామపక్ష పార్టీల నాయకులు ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాస్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ర్యాలీ తీశారు. చిట్యాలలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా గుండాల మండలంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద సీపీఐ(ఎం), సీపీఐ, కాంగ్రెస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఐఎంఎల్ ప్రజాపంథా, తెలంగాణ జనసమితి, దళితమహాసభ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ప్రతిపక్ష పార్టీల ఎంపీ సభ్యుల సస్పెన్షన్ చేయడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మిర్యాలగూడలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గీట్ల ముకుందరెడ్డి, గుడికందుల సత్యం పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరై కేంద్రంలోని బీజేపీ నియంతృత్వ ధోరణిని ఎండగట్టారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఈసీఐఎల్ చౌరస్తా వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నేతలకు ప్రజాస్వామ్య విలువలు తెలియజేసి జ్ఞానోదయం కల్పించాలని కోరుతూ ఘట్కేసర్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. షాపూర్‌నగర్ రైతు బజార్ నుంచి ర్యాలీ నిర్వహించారు. సీపీఐ ఆధ్వర్యంలో మేడ్చల్- మల్కాజి గిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులు, ఉపాధ్యాయుల సంక్షేమమే మా ఎజెండా

- టీఎస్‌యూటీఎఫ్ మైనార్టీ గురుకుల రాష్ట్ర కమిటీ పునరుద్ధాటన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మైనార్టీ గురుకుల విద్యార్థులు, ఉపాధ్యాయుల సంక్షేమమే తమ ఎజెండా అని టీఎస్‌యూటీఎఫ్ మైనార్టీ గురుకుల రాష్ట్ర కమిటీ పునరుద్ఘాటించింది. ఈ మేరకు మైనార్టీ గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి షఫీఉల్లాను టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య నేతృత్వంలో కలిసి ఆ సంఘం రాష్ట్ర కమిటీ బాధ్యులను పరిచయం చేశారు. మైనార్టీ గురుకుల రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా జి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా ఎం మహేశ్, కోశాధికారిగా పి నరసింహ, ఉపాధ్యక్షులుగా పి భరత్, కె శైలజ, బి లింగస్వామి, వి రాజిరెడ్డి, ఎస్‌కే జావిద్, ఎం జ్యోతి, ఎస్‌కే మోసిన్, కార్యదర్శులుగా వి దామోదర్, భూపేందర్ కౌర్, కె నరేష్‌కుమార్, జి మల్లేషం, ఎస్ గంగారెడ్డి, కె సుమతిరెడ్డి, జి విజయ్ ఎన్నికయ్యారని వివరించారు.

ఈ సందర్భంగా మైనార్టీ గురుకుల సొసైటీ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అన్ని అంశాలనూ పరిశీలించి ప్రతినెలా సంఘాలను పిలిచి సమీక్ష నిర్వహిస్తామంటూ కార్యదర్శి సానుకూలంగా స్పందించారని తెలిపారు. బదిలీలు, పదోన్నతులు, ఉపాధ్యాయుల సీపీఎస్ పెండింగ్ బిల్లులు సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలని కోరగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పని 9చేయాలంటూ సంఘ నాయకులకు ఆయన సూచించారని వివరించారు.